సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శుక్రవారం • 25 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 181 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
www.twitter.com
/leaderramanamurthy/





నేతలంతా ఒకే చోట

విగ్రహాల కోసం పార్క్ • స్మార్ట్‌గా ప్రయోగం

స్థలాన్వేషణలో అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు బతికి ఉన్నపుడు కలసి కట్టుగా ఉన్నారో లేదో కానీ, వారి చనిపోయి విగ్రహాలుగా మారిన తరువాత అందరినీ ఒకేచోట చేర్చాలన్న బృహత్తరమైన ఆలోచనకు జీవీఎంసీ పదును పెడుతోంది. ఈ విధంగా నగరంలో అనుమతి లేకుండా ఉన్న విగ్రహాలకు ఒక పార్కు ఏర్పాటు చేసే యోచనలో మహా విశాఖ అధికారులున్నారు. బహుశ ఇది దేశంలోనే తొలి ప్రయత్నం కావచ్చు. స్మార్ట్ సిటీ మహావిశాఖలో విగ్రహాలకు ఒక పార్కు ఏర్పాటు కొత్త రికార్డును సృష్టించవచ్చు. నగరమంతా ఇష్టారాజ్యంగా విగ్రహాలు ఏర్పాటు చేయడంతో స్మార్ట్‌సిటీకి తలవొంపులొస్తున్నాయని తలంచిన అధికారులు దీనికో పరిష్కారాన్ని వెతికే పనిలో పడ్డారు. అనుమతి లేని విగ్రహాలను అన్నింటికి ఒకే చోటకు చేర్చితే చాలా వరకు ఇబ్బందులను అధిగమించ వచ్చున్న నిర్ణయానికి అధికారులొచ్చారు. ఇందులో భాగంగా అనుమతిలేని విగ్రహాల వివరాలను సేకరిస్తున్నారు. ఇలా అనుమతి లేని విగ్రహాలు నగరంలో ఎన్నిఉన్నాయో లెక్క తేల్చే పనిలో ఇప్పుడు సిబ్బంది బిజీగా ఉన్నారు. నగరంలో ఆర్‌కె బీచ్‌తో పాటు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రముఖుల విగ్రహాలను అనుమతి

మిగతా 2లో

కులం అంటగట్టకండి : వంగవీటి



విజయవాడ: వైసీపీ అధ్యక్షుడు, రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీలో నాలుగేళ్ళుగా తన క్యారెక్టర్‌ను చంపేశారని ఆరోపించారు. అందుకే తాను ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రజా జీవితంలో కొనసాగాలని అనుకుంటున్నానని

మిగతా 2లో

స్కీం పెట్టు.. ఓటు పట్టు



సర్కార్ సొమ్ముతో ఓట్లు కొనుగోలు

వేల కోట్ల తాయిలాలతో రెడీ

పేద రాష్ట్రంపై పెను భారం

ప్రత్యేక ప్రతినిధి

ఓటు కోసం ఎంతకైనా తెగించే రోజులు వచ్చేశాయి. ఒక్క ఓటుకు ఏకంగా రెండు వేల రూపాయలు లంచంగా ఇచ్చారని నంద్యాల ఉప ఎన్నిక కోడై కూసింది. మరో రెండేళ్లు ముందుకు వచ్చాం కదా, ఇపుడు ఏకంగా అయిదు నుంచి పది వేలకు కూడా ఓటు రేటు పెరిగినట్లుంది. కాదు, పెంచేస్తున్నారు. దాంతో, ఈ ప్రజాస్వామ్యం మహా ఖరీదైపోతోంది. ఏం చేసైనా ఓటును పట్టేయాలన్న ఆరాటం ఇపుడు రాజకీయ పెద్దలకు పట్టుకుంది. దానికి మంది సొమ్మును కూడా మరచిపోయి దర్జాగా ఎర వేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీలకు ఎన్నికలలో గెలవడం చాలా సులువు. ఎందుచేతనంటే వారి వద్దనే ఖజానా ఉంటుంది. దానికి చిల్లుపెడితే చాలు, ఎన్ని ఓట్లు అయినా పిండుకోవచ్చు. ఇపుడు ఏపీ సర్కార్ అదే పని చేస్తోంది. నాలుగున్నరేళ్ల పాటు మాది అద్భుతమైన పాలన అని గొప్పలు చెప్పుకునే శ్రీమాన్ చంద్రబాబునాయుడు గారు ఇపుడు ఎన్నికల వేళ ఆదరాబాదరాగా అన్ని వర్గాలను ప్రసన్నం చేసుకోవడానికి తాయిలాల మూటను తీస్తూంటే తన పాలనపై బాబుకే నమ్మకంలేదా అన్న అనుమానాలు అందరికీ వస్తున్నాయి. గత ఎన్నికలలో చెప్పిన హామీలు ఎంతవరకూ అమలుచేశారన్నది పక్కన పెడితే ఇపుడు కొత్త కొత్త స్కీములతో జనాన్ని ముంచెత్తడానికి టీడీపీ సర్కార్ రెడీ అయిపోతోంది. వన్ ప్లస్ వన్ ఆఫర్ మాదిరిగా బాబు సర్కార్ ఇపుడు వివిధ వర్గాలకు బాగానే పథకాలను అందిస్తోంది. అయితే ఇవన్నీ పార్టీ నిధుల నుంచి కాదు, సొంత జేబుల నుంచి అసలే కాదు, ప్రభుత్వం చేతిలో ఉంది కాబట్టి ప్రజలు కట్టే పన్నుల నుంచి వచ్చిన

మిగతా 2లో

పాలనకు ఓట్లు పడవా ?

నాలుగున్నరేళ్ల టీడీపీ పాలన అద్భుతమంటూ తెల్లారిలేచిందే ఊదరగొడుతున్న పసుపు పార్టీ పెద్దలు మరి ఆ పాలననే జనం ముందుంచి ఎన్నికలకు వెళ్లవచ్చు. కానీ,ఎన్నికలకు మూడు నెలల ముందు పథకాలను బయటకు తీసి ఓట్ల కోసం గేలం వేస్తున్నారంటే తమ పాలనపై వారికే నమ్మకం లేదా అని విపక్షాలు విమర్శిస్తున్నాయి. అనుభవం కలిగిన నాయకునిగా చంద్రబాబును 2014 ఎన్నికలలో జనం ఆదరించి ముఖ్యమంత్రిని చేశారు. అప్పట్లో అద్భుతమైన రాజధాని కడతామని, పోలవరం లాంటి నీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేస్తామని టీడీపీ నాయకులు చెప్పి అధికారంలోకి వచ్చారు. మరి, ఈ నాలుగున్నరేళ్లలో రాజధాని అమరావతి అలాగే ఉంది, పోలవరం ప్రాజెక్టు సంగతి అందరికీ తెలిసిందే. ఇక, పాలనాపరంగా కూడా చెప్పుకోదగినది ఏదీ లేకనే సంక్షేమ పథకాల తాయిలాలతో వచ్చే ఎన్నికలలో ఒడ్డు చేరుకుందామన్న తపన టీడీపీలో కనిపిస్తోందని అంటున్నారు. అయితే, ప్రభుత్వ ఖజానాను ఫణంగా

మిగతా 2లో



ప్రైవేట్ ల్యాబ్‌లే దిక్కు

సర్కార్ దవాఖానాల్లో పడకేసిన స్కానింగ్ మిషన్లు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్ : దేశంలోనే రెండవ స్థానంలో ఉందని గొప్పలు చెప్తున్న ఎన్టీఆర్ వైద్యాలయంలో సిటి స్కాన్ మిషన్, అల్ట్రా సౌండ్ స్కాన్ మిషన్ మూడు నెలలుగా పనిచేయడం లేదు. ఈ రెండు రూమ్‌ల గదులకు తాళాలు వేసి రిపేరులో ఉన్నవి అని బోర్డులను కూడా వ్రేలాడదీశారు. దీంతో రోగులు నానా అవస్థలు పడి ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే 2008వ సంవత్సరంలో సిటి స్కాన్, అల్ట్రాసౌండ్ స్కాన్ మిషన్లను ఏర్పాటు చేశారు. అప్పట్లో వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల అవసరాలకు సిటి స్కాన్ యూనిట్‌ను



ఏర్పాటు చేశారు. ఆ తరువాత వినియోగంలోకి వచ్చింది. ప్రస్తుతం ఆసుపత్రి స్థాయి 250పడకల స్థాయికి చేరింది. రెడియోలజిస్టును కూడా నియమించారు. రెడియాలజిస్టు ఉన్నప్పటికీ స్కానింగు మిషన్, అల్ట్రాసౌండ్ స్కాన్ మిషన్ పనిచేయకపోవడంతో రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. గైనకాలజీ, న్యూరాలజీ, జనరల్ ఫిజియన్, సర్జన్, ఆర్థో వంటి కీలక విభాగాల వైద్య నిపుణులు కూడా ఉన్నారు. వీరు రోజుకు 40 నుంచి 50 మందికి స్కాన్‌లు రాస్తున్నారు. ఇక్కడ స్కానింగ్ లేకపోవడం వలన ప్రైవేట్ ల్యాబ్‌ల్లో స్కానింగ్ చేయించుకొని 2,500

మిగతా 2లో

ఆర్మీ ఉద్యోగిపై దాడి

అభూతకల్పన

పాత కక్ష్యలతోనే తప్పుడు ఫిర్యాదు

గౌరీ పరమేశ్వర ఉత్సవ కమిటీ స్పష్టం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆర్మీ ఉద్యోగిపై తాము దాడి చేయలేదని అనకాపల్లి గౌరీ పరమేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు ఒక ప్రటకనలో పేర్కొంది. కమిటీ సభ్యులు ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఆర్మీ ఉద్యోగిని చావగొట్టినా..' అనే శీర్షిక లీడర్ పత్రికలో ప్రచురణ అయిన వాటిపై స్పందించిన కమిటీ సభ్యులు ఆర్మీ ఉద్యోగి వశాధి శ్యామల రావు పాతకక్షల నేపథ్యంలోనే పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశాడని పేర్కొన్నారు. వేల్పుల వీధికి చెందిన పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొర్లి శేఖర్‌తో పాటు స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి వాకాడ నర్సింగరావు, బొద్దపు ప్రసాద్, వేల్పులవీధికి చెందిన అమరపల్లి కృష్ణాజీ, కొప్పోజు చిన్న అలియాస్ గోల్డ్ చిన్నతో పాటు మరికొంతమంది కలిసి దాడి చేయడంలో ఎటువంటి వాస్తవం లేదని, శ్యామలరావుతో అసలు గొడవ

మిగతా 2లో

మరింత బలపడాలి

రెండు రోజులలో పార్టీ కమిటీలు.. శ్రీకాకుళం పార్టీ సమీక్షలో జనసేనాని పవన్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పార్లమెంటు నియోజక వర్గాల కమిటీ, సబ్ కమిటీలు మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు. నగరంలోని ఓ ఓ రిసార్ట్‌లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన కార్యకర్తలతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటరీ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్న యోచనలో ఉన్నామని, ఒక్కో పార్లమెంటు స్థానానికి 11 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసామని పవన్ చెప్పారు. ఒక ఛైర్మన్, పాలనా విభాగం, న్యాయ విభాగం, స్పీకర్ ప్యానల్ ఏర్పాటు చేస్తాం. ఈ ప్యానల్.. కమిటీకి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కమిటీ కాలపరిమితి నాలుగు నెలలు మాత్రమే. అన్నీ అలోచించి కమిటీని ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కాగా, వారానికోసారి సామాన్యుడితో పార్టీ అధ్యక్షుడు కూర్చొనేలా పార్టీ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. జనసేన బలమని, రాత్రికి రాత్రి జనసేన బలాన్ని వ్యవస్థగా మార్చేయలేమని అన్నారు ఇదిలా ఉండగా, వైసీపీ అధినేత జగన్ రాజకీయ కుటుంబం నుంచి రావడంతో, గతంలో కాంగ్రెస్‌కు తర్వాత ఆ పార్టీకి బలంగా మారార న్నారు. ఎన్టీఆర్ స్థాపించిన స్థాపించిన టీడీపీకి ఇప్పటికే క్షేత్రస్థాయిలో బలం పుంజుకుందని చెప్పారు. ఇలాంటి పార్టీలతో ఢీ కొట్టాలంటే ఇంతకు మించిన బలాన్ని చేకూర్చుకోవాల న్నారు. 'మేధావులకు, అనుభవజ్ఞులకు పార్టీలో ఎలాంటి స్థానం కల్పించాలన్న అంశంపై ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పార్టీలో ఎవరు తప్పుచేసినా ఉపేక్షించేది లేదు. చివరకు నేను తప్పు చేసినా తప్పించేలా పార్టీ విధానాలను పొందుపరుస్తున్నామని పవన్ అన్నారు. 'ఎన్నో ఏళ్ల నుంచి ఉద్దానం కిడ్నీ సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేకపోయింది. ఉద్దానం ప్రజలకు స్వచ్ఛ మైన నీటిని అందించలేకపోయింది. వలసలను కూడా నివారించలేకపోయిందని పవన్ విమర్శించారు. జనసేన రాత్రికి రాత్రి అద్భుతాలు సృష్టిస్తుందని చెప్పడం లేదు. భావితరాల భవిత కోసం రాజకీయాల్లోకి వచ్చా. మార్పు సాధించి తీరుతా'మని పవన్ తెలిపారు. డబ్బుల పంపిణీ లేని రాజకీయ వ్యవస్థ తీసుకురావడమే జనసేన లక్ష్యమన్నారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

స్కీం పెట్టు.. ఓటు పట్టు

(మొదటిపేజీ తరువాయి)

సొమ్మును టీడీపీ గెలుపు కోసం ఇలా దర్జాగా వాడేసుకుంటోంది. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చినపుడు సామాజిక పింఛన్లను వేయి రూపాయలు చేశారు. నాలుగున్నరేళ్ల వరకూ అదే అమల వుతోంది. ఇపుడు ఎన్నికలు వస్తున్నాయని తెలిసి ఒక్కసారిగా ఆ పింఛన్లను రెట్టింపుచేసేశారు. సంక్రాంతి కానుక పేరు మీద బాబు సర్కార్ భారీ ప్రకటన చేసేసింది. ఇందులో వికలాంగులకు మూడు వేల రూపాయల పింఛన్లు అందుతూంటే వృద్ధులకు రెండువేల రూపాయలు నెలకు ఇస్తున్నారు. ఏపీవ్యాప్తంగా చూసుకుంటే 52 లక్షల మంది సామాజిక పింఛన్లు తీసుకుంటున్నారు. ఈ విధంగా లెక్కేసుకుంటే నెలకే వేయి కోట్ల రూపాయలు ఏడాదికి పన్నెండు వేల కోట్ల రూపాయలు ఖజానాపై పెను భారం పడుతోంది. ఇక, డ్వాక్రా సంఘాలలోని మహిళలకు ఒకొక్కరికీ పది వేల రూపాయలు వంతున పందేరాన్ని బాబు చేస్తున్నారు. ఇది అక్కచెల్లెమ్మలకు నజరానా అంటూ ఊదరగొడుతున్నారు. ఏపీలో డ్వాక్రా మహిళలు దాదాపుగా 94 లక్షల మంది పై చిలుకు ఉన్నారు. వీరందరికీ ఒకొక్కరికీ పది వేల రూపాయలు వంతున నజరానా అంటే ఏకంగా పది వేల కోట్ల రూపాయలు ఖజానాకు కన్నం పడుతోంది. ఇంతే కాకుండా, డ్వాక్రా మహిళలందరికీ స్మార్ట్ ఫోన్ ఉచితంగా ఇస్తామని చంద్రబాబు చెబుతున్నారు. ఆ విధంగా చూసుకుంటే ఒక్కో స్మార్ట్ ఫోను కనీసంగా నాలుగు వేల రూపాయలు ఉంటుంది. ఆ ఖర్చు కూడా నాలుగు వేల కోట్ల రూపాయలు పై మాటగా ఉంది. రైతుల కోసం తెలంగాణా సర్కార్ మాదిరిగా రైతు బంధు పథకం అంటున్నారు. ఎకరానికి పది వేల రూపాయలు వంతున వారికి బహుమతి ఇస్తోంది బాబు సర్కార్. ఏపీలో దాదాపుగా యాభై లక్షల పై చిలుకు రైతులు ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. వారందరికీ పదివేలు వంతున ఖర్చు రాస్తే ఖజానాపై ఏకంగా అయిదు వేల కోట్ల రూపాయల భారం పడుతోంది. ఇవి ఇప్పటికి చంద్రబాబు ప్రకటించిన వరాలు. మరికొద్ది రోజులలో అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. ఎన్నికల ముందు జరిగే చిట్టచివరి సమావేశాలు ఇవి. దాంతో, అసెంబ్లీ సాక్షిగా మరిన్ని పథకాలను ప్రకటించి మిగిలిపోయిన సామాజికవర్గాల ఓట్లను కొల్లగొట్టడానికి కూడా చంద్రబాబు సిద్ధమైపోతున్నారు. ఇప్పటికి ప్రకటించిన పథకాలనే తీసుకుంటే అక్షరాల 31 వేల కోట్ల పెనుభారం ఖజానా మీద పడుతోంది. వీటికి అదనంగా మరిన్ని పథకాలు తీసుకువస్తే యాభై వేల కోట్ల రూపా యలు ఆంధ్రప్రదేశ్ ఖజానాపై పడనుందని ఆర్థిక నిపు ణులు చెబుతున్నారు. ఉమ్మడి ఏపీ నుంచి విడిపోయిన తరువాత నవ్యాంధ్ర 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్‌తో ఏర్పడింది. బంగారు బాతు గుడ్డు హైదరా బాద్‌ను తెలంగాణాకు వదిలేశాం, ఏపీలో విశాఖ, విజయవాడ తప్ప చెప్పుకోదగిన నగరాలు లేవు. రాజధాని ఉంటే వచ్చే ఆదాయం వేరుగా ఉంటుంది. కానీ, ఇప్పటికీ డిజైన్ల వరకే అమరావతి పరిమితమైంది. ఓ వైపు టీడీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి దుబారా ఖర్చుతో నాలుగున్నరేళ్ల పాలనలో ఖజానా దివాళా తీసేసింది. విడిపోయిన ఏపీకి 94 వేల కోట్ల రూపాయలు అప్పులు ఉంటే చంద్రబాబు జమానాలో ఇప్పటికి ఆ అప్పును రెండు లక్షల యాభై రెండు వేల కోట్లకు పెంచగలిగారు. అది చాలదన్నట్లుగా ఇపుడు ఎన్నికల పథకాలను తెరమీదకు తెస్తూ ఓట్ల పంట పండించుకోవడం కోసం ఖజానాను పీల్చిపిప్పి చేస్తున్నారు. రేపటి అధికారం కోసం ఇలా పేద ప్రజలు తమ రక్తం దారపోసి కట్టిన పన్నుల సొమ్మును పథకా లకు మళ్లించడం ఎంతవరకూ సమంజసమన్న ప్రశ్న సామాన్యుడి వస్తోంది. ఇలా కులానికి, మతానికి, వర్గానికి, ప్రతీ వ్యక్తికి పథకం పేరిట ఖజానాను లూటీ చేస్తే రేపటి రోజున ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అంధ కారమయమవుతుందని మేధావులు ఆందోళన చెందు తున్నారు. దీనికంటే నిజానికి ఓటుకు నోటు దీని కంటే చాలా బాగుంటుందని వ్యంగ్యంగా అంటున్నారు. రాజకీయ పార్టీలు పెట్టుకునే ఆ ఖర్చు వారి జేబుల్లోంచే వెళ్తుంది. అలా కాకుండా మంది సొమ్ము నుంచి ఓట్ల కోసం దోచిపెట్టడం వల్ల యావత్తు రాష్ట్రానికే చేటు వస్తుందని హెచ్చరిస్తున్నారు. మరి అధికారం యావలో అన్నీ మరచిపోయి పరుగులు తీస్తున్న మన ఏలికలు ఈ మాటలు వింటారా..

పర్యాటకానికి సపోర్ట్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ పర్యాటక రంగంలో మరో కీలకమైన ఘట్టానికి తెరలేచింది. ఎన్నాళ్లుగానో విశాఖ వాసులను ఊరిస్తున్న సముద్ర టూరిజంకు తొలిఅడుగు పడింది. సముద్ర టూరిజంలో కీలకంగా భావించే క్రూయిజ్ విశాఖకు రానుంది. అమెరికా యూరోప్ లకు చెందిన పర్యాటకులతో కూడిన నౌక విశాఖకు రానుండటం ఇక్కడి టూరిజం రంగానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు మొట్ట మొదటి సారిగా విశాఖ వచ్చిన సిల్వర్ డిస్కవర్ క్రూయిజ్ కు కేంద్ర షిప్పింగ్ సెక్రెటరి, విశాఖపట్నం పోర్టు చైర్మన్ ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

విశాఖ నగరంలో ఉన్న భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా నగరం పర్యాటకంగా ప్రపంచ స్థాయికి చేరింది. ఇక్కడ ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు చుట్టూ ఎత్తైన కొండలు, సువిశాలమైన సాగర తీరం, నగరానికి అత్యంత సమీపంలో అరకు, ఏజెన్సీ అందాలు పర్యాటకుల మదిని దోచుకుంటాయి. ఇటీవలెనే టూరిజంను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు వాటర్ స్పోర్ట్స్ , సాహస క్రీడలు వంటి పర్యాటకులను ఆకట్టుకునే ఎన్నో వసతులు విశాఖలో కొలువయ్యాయి. ఇన్ని ఉన్నా సముద్ర పర్యాటకం మాత్రం నగరవాసులకు అందని ద్రాక్షాలా మారింది. దీనిపై స్థానిక అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞాపనలు పంపడంతో సముద్ర పర్యాటకానికి పచ్చ జెండా పడింది. కేంద్ర పర్యాటక శాఖ అధ్వర్యంలో విశాఖ పోర్టు సంయుక్తంగా క్రూయిజ్ టెర్మినల్ ను నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 80 కోట్ల రూపాయలతో టెర్మినల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రెండేళ్లలో ఈ టెర్మినల్ నిర్మాణం పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

టెర్మినల్ పూర్తయ్యే లోపు కొన్ని క్రూయిజ్ షిప్పులను విశాఖకు రప్పించాలని పోర్టు అధికారులు భావించారు. వాటి ద్వారా సముద్ర పర్యాటకాన్ని ఇక్కడి వారికి పరిచయం చేయాలని ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే 1980లో రష్యా నిర్మించిన సిల్వర్ డిస్కవర్ అనే క్రూయిజ్ షిప్పు నగరానికి చేరుకుంది. శ్రీలంక లోని ట్రింకోమలి నుంచి వచ్చిన ఈషిప్పులో అమెరికా యూరోప్ కు చెందిన పర్యాటకులతో పాటు ఇతర దేశాలకు చెందిన సుమారు 100 మంది పర్యాటకలు ఉన్నారు. శ్రీలంక నుంచి బయలుదేరిన షిప్పు చెన్నైకి వచ్చి అక్కడి నుంచి విశాఖకు చేరుకుంది. ఇక్కడ విదేశీ పర్యాటకులకు సాగర తీరంలో ఉన్న పర్యాటక ప్రదేశాలకు తీసుకువెళ్లారు.

విశాఖ పట్నంలో ఉన్న తరువాత క్రూయిజ్ షిప్ గోపాల్ పూర్ మీదుగా పారాదీప్ పోర్టుకు వెళుతుందని నిర్వాహకులు వెల్లడించారు. తీర ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రదేశాలను చూపిస్తూ సర్క్యూట్ టూరిజంలా ఈ క్యూయిజ్ సేవలు అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.



ఆర్మీ ఉద్యోగిపై దాడి
అభూతకల్పన

(మొదటిపేజీ తరువాయి)

పడలేదని, ఈ విషయంలో తయకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. శ్యామలరావుపై గతంలో ఆతని భార్య గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి విడిచిపెట్టారన్నారు. భార్య ఫిర్యాదుకు సహకరించమన్నా కక్షతో ఇప్పుడు కొట్టారని తప్పుడు ఫిర్యాదు ఇచ్చినట్టు చెప్పారు. శ్యామలరావు మద్యానికి మత్తుకు బానిసగా చెప్పారు. మద్యం మత్తులో ప్రజల్ని ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా ఈ నెల 18వ తేదీన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు విఘాతం కల్గించేలా ప్రవర్తించి రెచ్చగొట్టాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు, ఇతర రాజకీయ ప్రముఖుల ఫ్లెక్సీలు చించడంతో ప్రశ్నించిన కమిటీ సభ్యులను, వాలంటర్లను, తమపై దాడి చేశాడన్నారు. తానే బట్టలు తీసి, తొడలు కొట్టి, చాలెంజ్‌లు విసురుతూ గొడవకు కారణమై తిరిగి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడని తెలిపారు. తామెక్కడ పోలీసులకు ఫిర్యాదు చేస్తామోనన్న భయంతో ముందుగా ఫిర్యాదు చేసి తప్పుడు ప్రచారం మొదలు పెట్టాడన్నారు. శ్యామలరావుది తప్పుడు ప్రచారమన్నారు. నిజాలు నిగ్గు తేలాలంటే బహిరంగంగా విచారణ జరిపితే సరిపోతుందన్నారు. గతేదాది ఆగష్టులో శ్యామలరావు తమపై దాడి చేయడంతో పోలీసులు ఆతనిపై కూడా కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఆర్మీ ఉద్యోగిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఖండించిన వారిలో గొర్లి శేఖర్‌తో పాటు స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి వాకాడ నర్సింగరావు, బొడ్డపు ప్రసాద్, వేల్పులవీధికి చెందిన అమరపల్లి కృష్ణాజీ, కొప్పోజు చిన్న అలియాస్ గోల్డ్ చిన్నలున్నారు. ఆర్మీ ఉద్యోగి ఏ క్షణాన తమపై దాడిచేస్తాడోనన్న ఆందోళనను వారు వెలిబుచ్చారు.

పాలనకు ఓట్లు పడవా ?

(మొదటిపేజీ తరువాయి)

పెట్టి ఓట్లు దండుకోవడమేంటన్న ప్రశ్నను ప్రతిపక్షాలు సంధిస్తున్నాయి. కాగా, దీనిపైన రాజకీయ పండితులు, మేధావులు స్పందిస్తూ అధికారంలో ఉన్న పార్టీలు ఎన్నికల ముందు తాయిలాలను, కొత్తపథకాలను ప్రకటించే విధానాన్ని రద్దు చేస్తూ చట్టాన్ని తేవాలని కోరుతున్నారు. ఎన్నికలలో జనాకర్షక పథకాలను అమలుచేసి ఓట్లు దండుకునేవారికి అడ్డుకట్ట వేసేలా ఎన్నికలకు ఏడాది ముందు నుంచి ఈ తరహా పథకాలను ప్రకటించకుండా చట్టం చేయాలని కూడా సూచిస్తున్నారు. అలా చేసినపుడే ఈ రకమైన రాజకీయ దోపిడీకి అడ్డుకట్టపడుతుందని అంటున్నారు.

బ్యాలెట్ ప్రసక్తే లేదు

న్యూఢిల్లీ : త్వరలో జరుగనున్న దేశ సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ పేపరు వినియోగించే ప్రసక్తే లేదని కేంద్ర ఎన్నికల కమిషనర్ గురువారం స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీలు ఈవీఎంల పనితీరుపై పలు అభ్యంతరాలు లేవనెత్తుతూ వచ్చే ఎన్నికల్లో ఈవీఎంలు రద్దుచేసి పురాతన బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టమని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది.

ఎస్సీ, ఎస్టీ చట్టం సవరణలపై స్టేకి నో

న్యూఢిల్లీ : ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం 2018లో చేసిన నూతన సవరణలపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎస్సీ ఎస్టీలపై వేధింపులకు పాల్పడిన వారిని ఎలాంటి విచారణ లేకుండానే అరెస్టు చేసేందుకు ఈ సవరణ చట్టం అనుమతిస్తోంది. కాగా ఈ చట్టంలోని సవరణలకు వ్యతిరేకంగా దాఖలైన అన్ని పిటిషన్లతో పాటు గతేదాది మార్చి 20న సుప్రీం ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను కలిపి ఒకేసారి విచారించనున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టానికి చేసిన కొత్త సవరణలు న్యాయవిరుద్ధమని ప్రకటించాలని పిటిషనర్లు కోరుతున్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద తక్షణ అరెస్టుల నుంచి రక్షణ కల్పిస్తూ గతేదాది మార్చి 20న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో... ఈ తీర్పును పక్కనబెడుతూ కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 9న సవరణ బిల్లును ఆమోదించింది.

ప్రైవేట్ ల్యాబ్‌లే దిక్కు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి 3,500రూపాయల వరకు చెల్లించాల్సి వస్తుందని రోగులు లబోదిబోమంటున్నారు. ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఇప్పటి వరకు కోటి రూపాయలు ఖర్చు చేసినట్లుగా చెబుతున్నారు. ఏ ఖర్చులకు అభివృద్ధి కమిటీ అనుమతులేవు. దీనిపై విచారణ జరిపి కోటి రూపాయలు దేనికి ఖర్చు చేశారు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కూడా నిర్వహించడంలేదు. వంద పడకల ఆసుపత్రి నుంచి 250పడకలకు స్థాయిని పెంచినప్పటికీ స్టాఫ్ పెటరన్ సంఖ్యను పెంచకపోవడంతో రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యం స్పందించి తక్షణమే స్కానింగ్ మిషన్‌కు, అల్ట్రాసౌండ్ సౌండ్ స్కాన్ మిషన్‌కు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని రోగులు, వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

నేతలంతా ఒకే చోట

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా ప్రతిష్టించడంతో నగరం స్వరూపం మారిపోవడంతో పాటు నిత్యం ట్రాఫిక్ సమస్య, వర్థంతి, జయంతి పేర్లతో చేసే సభలతో సమస్యలను అధికారులు ఎదర్కొంటున్నారు. అలాగే అనుమతిలేని విగ్రహాలు ప్రతిష్టపై కూడా న్యాయస్థానాల్లో వివాదాలు నడుస్తున్నాయి. వీటన్నింటిని అధిగమించడంతో పాటు విగ్రహ దాతలకు ఊరటనిచ్చేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఇందులో భాగంగా సర్వే నిర్వహిస్తున్నారు. నగరం మొత్తం మీద అనుమతి లేని విగ్రహాలు వందల్లో ఉండవచ్చంటున్నారు. వీటన్నింటికి ఒకే చోట పార్కులా ఏర్పాటు చేయాలంటే ఎకరాల్లో భూమి అవసరమవుతుంది. అలాగే ఒకే నాయకుడి విగ్రహాలు అన్నీ ఒక్క చోట చేరితే కనులకు ఇంపు చేకూరడంతో పాటు సమస్యలు తొలగిపోతా యంటున్నారు. ఇందుకోసం భూమిని సయితం కేటాయించేలా ఇప్పటికే చర్యలు ప్రారంభించారు. మహా విశాఖ ఇప్పటికే 72వార్డులకు విస్తరించి ఉంది. ఒకే ప్రాంతంలో విగ్రహాలు ఏర్పాటు అయితే విగ్రహాలను కొలిచే అభిమానులకు కొంత ఇబ్బందిగా మారే అవకాశముంది. అభిమానం ముందు వ్యవ ప్రయాసలు కష్టం కాబోవని తలించి అధికారులు ఇప్పుడు వినూత్న మహా ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.

కులం అంటగట్టకండి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. తాను వైసీపీలో చేరేటప్పుడు తనను సొంత తమ్ముడి కంటే ఎక్కువ అని జగన్ చెప్పారని గుర్తు చేసుకున్నారు. తన తండ్రి ఆశయాల సాధన కోసం తాను వైసీపీలో అన్నీ భరించానని చెప్పారు. తన తండ్రిని అన్ని పార్టీల వారు అభిమానిస్తారని చెప్పారు. వైసీపీలో తనకు జరిగిన అవమానాలు ఇతరులకు జరగకూడదన్నారు. తన తండ్రి విగ్రహావిష్కరణకు వెళ్లేందుకు తాను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. కానీ ఎవరి పర్మిషన్ తీసుకొని వెళ్లాలని వారు నిలదీశారన్నారు. తన తండ్రి విగ్రహావిష్కరణ కోసం ఎవరి అనుమతి తీసుకోవాలో తనకు అర్థం కావడం లేదని వంగవీటి రాధాక ృష్ణ అన్నారు. ఇది ప్రజల్లో ఉన్న అభిమానమని, తమకు ఎవరూ జాలి చూపించాల్సిన అవసరం లేదన్నారు. జగన్ తన పద్ధతిని మార్చుకొని వంగవీటి రంగా అభిమానులను గౌరవించాలన్నారు. తనను చంపేస్తామని కూడా కొందరు బెదిరిస్తున్నారని రాధాకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేసారు. తాను తాడు బొంగరం లేనివాడిని అను చంపేయాలనుకుంటే హ్యాపీగా చంపేసుకోండని అన్నారు. తనకు తన తండ్రి ఆశయాలు ముఖ్యమని చెప్పారు. పేద ప్రజలు బాగుండాలని తన తండ్రి పోరాడి, ప్రాణాలు ఇచ్చారని వంగవీటి రాధా చెప్పారు. తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ఎలాంటి ఆంక్షలు లేని రాజకీయ జీవితం కోసమే రాజీనామా చేసినట్లు తెలిపారు. వైసీపీని వీడటానికి గల కారణాలు తాను ముందే చెప్పానని అన్నారు. తన తండ్రి ఆశయం ముఖ్యమని నేను నిర్ణయించుకున్నానని చెప్పారు. ఒక ఎమ్మెల్యేకు గౌరవం ఇవ్వలేని పార్టీలో తాను ఎందుకు ఉండాలని వంగవీటి రాధాక ృష్ణ ప్రశ్నించారు. మీ సోషల్ మీడియా దాడులకు నేను భయపడి పారిపోయేది లేదని వైసీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీ వాళ్లు రకరకాల గ్రూపులు క్రియేట్ చేశారని, కొంతమంది బెదిరింపులకు దిగుతున్నారని, చంపేస్తామని అంటున్నారని అన్నారు. నేనే సర్వస్వం, నేను చెప్పిందే వేదం అనే వైఖరి జగన్‌ది అని దుయ్యబట్టారు. తన వాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని చెప్పారు. టీడీపీ వాళ్లు పార్టీలోకి రావాలని తనను ఆహ్వానించారని చెప్పారు.

బోదవ్యాధిపై అవగాహన అవసరం

జిల్లా మలేరియా అధికారి వై మణి





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బోదవ్యాధి పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి వుండాలని, ఇంటివద్ద పరిశుభ్రతులు పాటించాలని జిల్లా మలేరియా అధికారి వై మణి తెలిపారు. గురువారం ప్రసాద్ గార్డెన్స్‌లో జాతీయకీటక జనిత వ్యాధి నియంత్రణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతుతూ ఇంటి పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పైడిరాజు, రత్నం, ప్రభాకర్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

ఉచిత యోగా శిబిరం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆస్మా, మధుమేహ వ్యాధిగ్రస్తులకు యోగా శిక్షణద్వారా ఉపశమనం కల్గించవచ్చని ఏయూ యోగా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ కె. రమేష్‌బాబు అన్నారు. ఈ యోగా శిక్షణా తరగతులు ఈనెల 27నుంచి ఫిబ్రవరి 7వరకు యోగా విలేజ్‌లో నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. దీనిలో భాగంగా ఆసనాలు, ప్రాణాయామం, శుద్ధిక్రియ తదితర మార్గాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని డాక్టర్ ఆర్. తులసిరావ్ ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేవారు ఈనెల 25లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 98496 30856 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

తోపుడుబళ్లు కార్మికులను తొలగించడం అన్యాయం

సీఐటీయు మద్దిలపాలెం జోన్ కమిటీ అధ్యక్షుడు కృష్ణారావు



ధర్నా చేస్తున్న జీవీఎంసీ కార్మికులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్వచ్ఛభారత్ పేరుతో తోపుడుబళ్ళు కార్మికులను తొలగించడం అన్యాయం.. చినవాల్తేరులో కార్మికులపై దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి సీఐటీయు మద్దిలపాలెం జోన్ కమిటీ అధ్యక్షుడు కృష్ణారావు డిమాండ్ చేసారు. గురువారం నిరసనగా గురువారం జీవీఎంసీ మెయిన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఇతర వీఐపీలు విశాఖకు వచ్చినప్పుడు తోపుడుబళ్ళు కార్మికులకు 3రోజులు ఉపాధి లేకుండా పోతోంది. జీవీఎంసీ అధికారులు, పోలీసులు ఏదో పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారు. కార్మికుల ఉపాధిని పోగొట్టే విధానాలు అవలంభిస్తున్న కమీషనర్, జోనల్ కమీషనర్ వైఖరికి జోన్ 2 పరిధిలో స్మార్ట్ సిటీ, స్వచ్ఛభారత్ పేరుతో తోపుడుబళ్ళు, చిల్లరవ్యాపారస్తులను తొలగించడం అన్యాయమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చినవాల్తేరు, ఈనాడు, ఇసుకతోట, ఎంవిపి, మద్దిలపాలెం ప్రాంతాలలో గత 10ఏళ్ల నుండి తోపుడుబళ్లపై టిఫిన్, న్యూడిల్స్, పానీపూరి, ఫ్రూట్స్ వంటివి అమ్ముకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని, చినవాల్తేరు కొటక్ స్కూలు ఆవరణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగని ప్రదేశంలో వ్యాపారం చేసుకుంటున్న నలుగురు కార్మికులను ఈ నెల 14న జివిఎంసి ఉద్యోగులైన జయరాజ్, ప్రసన్న వెళ్ళి లంచం అడిగితే ఇవ్వలేదని కార్మికుల సరుకులను రోడ్డుపాలు చేసారని సీఐటీయు మద్దిలపాలెం జోన్ కమిటీ అధ్యక్షుడు కృష్ణారావు తెలిపారు. గ్యాస్ బండలు, ఇతర వస్తువులను పట్టుకొని వెళ్ళిపోయారు. ఈ విషయంలో జోనల్ కమీషనర్, ప్రధాన కమీషనర్ల ఇద్దరూ ఒకరిపై ఒకరు దాటవేస్తూ కార్మికుల ఉపాధిని పోగొట్టే వైఖరిని ప్రదర్శించారని పేర్కొన్నారు. తోపుడుబళ్ళు, చిల్లరవ్యాపారస్తులు ఎక్కడైతే వ్యాపారం చేసుకుంటారో అక్కడే వారికి ఉపాధి రక్షణ కల్పించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఈ తీర్పును అమలు చేయకుండా తుంగలోతొక్కుతున్నాంన్నారు. కొంతమందికి జీవీఎంసీ గుర్తింపు కార్డులు ఇచ్చినప్పటికీ వారి ఉపాధికి రక్షణలేకుండా చేస్తున్నారు. కార్మికుల వ్యాపార ప్రదేశాల్లో ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వీరికి హాకర్‌జోన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికీ ఏర్పాటు చేయలేదన్నారు. పైగా స్థానిక ఎమ్మెల్యేల అనుచరులకు రక్షణ కల్పిస్తూ ఏకపక్షంగా అధికారులు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. వీధి విక్రయదారులకు ఉపాధి రక్షణ కల్పించాలని, చినవాల్తేరులో తాగి వెళ్ళి సరుకులను రోడ్డుపాలు చేసిన జయరాజ్, ప్రసన్నలపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుర్తింపుకార్డులు ఇవ్వాలి. హాకర్జోన్స్ ఏర్పాటు చేయాలి డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఆఫీస్బేరర్ వి.కృష్ణారావు, జోన్ కార్యదర్శి ఎ.సింహాచలం, సీనియర్ నాయకులు అనపర్తి అప్పారావు, తోపుడుబళ్ళు, చిల్లరవ్యాపారస్తుల సంఘం నాయకులు అప్పారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే వస్తారా

మాకు న్యాయం చేయండి మంత్రి గంటాని నిలదీసిన మహిళలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఎన్నికల సమయంలో ఓట్లకోసమే తమ వద్దకు వస్తారా? అవసరం తీరాకా మమ్మల్ని మరిచిపోతారా అంటూ మానవవనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావుని స్థానిక హహిళలు అడ్డగించారు. వివరాల్లోకి వెళితే గురువారం ప్రభుత్వ అతిథి గృహంలో ముఖ్యమంత్రి పర్యటన వివరాలు జిల్లాకలెక్టర్ కాటమనేని భా స్కర్, జీవీఎంసీ కమిషనర్ హరినారా యణన్‌లతో రివ్యూ నిర్వహించి తిరిగి పయనమవుతున్న సమయంలో కొందరు మహిళలు మంత్రి కాన్వాయ్‌ని అడ్డగించారు. గత ఇరవైఐదుసం వత్సరా లుగా కొమ్మాది ఎస్పీకాలనీ దేవీమె ట్టరోడ్ సర్వేనెంబరు 114లో పూరిపాకలు, షెడ్లు వేసుకుని దుర్భర జీవితం గడుపుతున్నామన్నారు. తమ స్థలాలకు తక్షణమే పట్టాలు ఇప్పించి చట్టబద్దత కల్పించాలని మంత్రిని డిమాండ్ చేశారు. వారి మాటలు పట్టించుకోకుండా మంత్రి వెళ్ళిపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గత ఇన్నిసంవత్సపరాలుగా నివాసంవుంటే విద్యుత్ బిల్లులు కడుతూ హక్కుఅనుభవంలో వున్నామని తెలిపారు. సుమారు యాభైకుటుంబాలు నివాసముంటున్నామని గతంలోసర్వేమొత్తం పూర్తి అయిందన్నారు. మంత్రి గంటాశ్రీనివాసరావుని పలుమార్లు కలిశామని ఇంటికివెళితే వున్నచోటకు రమ్మని, ఇప్పటివలే వున్నపచోటుకి వెళితే తరువాత కలవమని మొహం చాటేస్తున్నారని ఆవేధన వ్యక్తంచేశారు. సార్వత్రిక ఎన్నికలకోడ్ వస్తే తమకు న్యాయం జరగతదని, తక్షణమే మంత్రి తమకు న్యాయం చెయ్యకపోతే ఆందోళనకు దిగుతామని తెలిపారు.



మంత్రిని నిలదీసిన మహిళలు

సిఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి:

ఈనెల 25న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు విశాఖ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వున్న తొంబైలక్షల మంది మహిళామండలిసభ్యులకు పసుపుకుంకుమల క్రింద పదివేలు చొప్పున ఇవ్వడం సంతోషకరమన్నారు.ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు గుంటూరు, కడప పర్యటనల అనంతరం విశాఖ చేరుకుంటారని, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరిజిల్లాలకు చెందిన యాభైవేలమంది మహిళలు కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో జరగబోయే కార్యక్రమానికి అందరూ హాజరవ్వాలని పిలుపునిచ్చారు. చంద్రన్న కానుక, చంద్రన్నభీమా, పెళ్ళికానుక తదితర 111 సంక్షేమపథకాలు రూ.65వేల కోట్లు వెచ్చించి అమలు చేస్తున్నమని, ఎన్నికల ముందు ఇచ్చే కానులకు కాదని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాదానమిచ్చారు.సోంబాబు, బి.మంగ, పి .పార్వతి, ఎం. పార్వతి, పోలిపిల్లి బంగారమ్మ, సూరమ్మ, లక్ష్మి, ఆర్.కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాదా సీదాగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

శాఖల వారి విధానానికి స్వస్తి ప్రతి సభ్యునికి మాట్లాడేందుకు అవకాశం కొత్త కలెక్టర్ భాస్కర్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ చిట్టచివరి జిల్లాపరిషత్ సమావేశం గురువారం జిల్లాకి కొత్తగా వచ్చిన కలెక్టర్ కాటమనేని బాస్కర్ అధ్యక్షతన జిల్లాపరిషత్ సమావేశమందిరంలో జరిగింది. జిల్లాలో వున్న ముగ్గురు మంత్రులు అయ్యన్న పాత్రుడు, గంటా శ్రీనివాసరావు, కిడారి శ్రవణ్‌కుమార్‌లతో పాటు ఎంఎల్ఏలు, ఎంపీ, ఎంఎల్‌సీలు హాజరవుతారని సమస్యలన్నీ చెప్పుకోవచ్చని తమ సమస్యలు తీరిపోతాయని వచ్చిన సభ్యులకు నిరాశే ఎదురైంది. మంత్రి శ్రవణ్‌కుమార్ సభప్రారంభమైన నలబైఅయిదు నిముషాల తరువాత హాజరుకాగా ఎంపీ అవంతీ శ్రీనివాసరావు సభప్రారంభమైన గంటలోపే పనివుందంటూ వెనుతిరిగారు. ఎంఎల్ఏ లు పంచకర్ల రమేష్‌బాబు, పాయకరావుపేట ఎంఎల్ఏ అనితమాత్రమే హజరై ప్రజల సమస్యలను సభదృష్టికి తీసుకువచ్చారు. నర్సీపట్నం ఎంపీపీ రమణమ్మ మాట్లాడుతూ తమ మండలంలోని వేములపూడి పంచాయితీ పరిదిలో పాఠశాలకు సుమారు రూ.7కోట్లు విలువచేసే 5.40 ఎకరాల భూమిని పద్మనాభుడి బెన్నయ్యశెట్టి వితరణగా ఇచ్చారని తెలిపారు. అయితే విరాళదాతలు పాఠశాలకు తమ పేరు పెట్టమని పదేపదే వేడుకుంటున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ బాస్కర్ డీఈవో లింగేశ్వరరెడ్డిని వివరణకోరగా ఈవిషయం విద్యాశాఖ కమీషనరుకు పంపామని ఆర్డర్లు వచ్చిన వెంటనే అమలుచేస్తామని చెప్పగా ఒకింత అసహనానికి గురైన కలెక్టర్ మీరు తరువాత తదుపరి చర్యలు చేపట్టారా,వివిరణ అడిగి తెలుసుకున్నారా అని డిఈవో ని ప్రశ్నించారు. తక్షణమే పేరుపెట్టుకోవడానికి అనుమతులు ఇవ్వమని, తరువాత కమీషనరేటుకు తెలపమని ఆదేశాలిచ్చారు. నాతవరం ఎంపీపీ ఎస్ సన్యాసిదేముడు మాట్లాడుతూ గోకులం పేరుతో రైతులకు పశువుల శాలనిర్మాణానికి గానూ పదిశాతం చెల్లిస్తే చాలని మిగతా తొంబైశాతం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పి ఇప్పుడు ముప్పదిశాతం కట్టమంటున్నారని తమకు న్యాయం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇది రాష్ట్రవ్యాప్త సమస్య కావున ప్రభుత్వనిర్ణయం మేరకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రస్తుతం ఇరవై శాతం మినహాయించి మిగిలిన ఎనబైశాతం నిర్మాణం చేసుకోమని సూచించారు. బీమిలి సభ్యుదు ఎస్ అప్పారావు మాట్లాడుతూ చిప్పాడ పంచాయితీలో 300 మంది విద్యార్దులు చదువుతున్న ఉన్నతపాఠశాల స్థల విషయంలో రెవెన్యూఅధికారుల నిర్లక్ష్యం కారణంగా కోర్టులో కేసు కొట్టేశారని తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ జెడ్‌పీ సిఈవోని మినట్స్‌బుక్ లో నమోదుచేసి పూర్తి విచారణ చేపట్టాలన్నారు. ఇప్పటివరకూ వున్న శాఖలవారి ఉపన్యాసాలు కాకుండా కొత్త కలెక్టర్ కొత్త వరవడికి శ్రీకారం చుట్టారు. సమయాభావంచేత ప్రతిఒక్కరూ మాట్లాడాలంటే ఒక్కొక్కరూ వారివారి సమస్యలు చెప్పుకుంటే తక్షణమే సంబందిత శాఖాధికారులు సమాదానమిస్తారని సూచించారు. ఎంఎల్ఏ పంచకర్ల రమేష్‌బాబు సూచనమేరకు కలెక్టర్ సూచనను పరిగణలోకి తీసుకున్నారు. భవిష్యత్తులో జెడ్‌పీ సమావేశానికి హాజరుకాకపోతే సంబందిత అధికారి జిల్లా పరిషత్‌చైర్మన్‌తో లిఖితపూర్వక అనుమతి తప్పనిసరని తెలిపారు.ఎంపీల్యాండ్, ఎస్‌డీఎఫ్ తదితర నిదులను వందశాతం మార్చి 31కల్లా విడుదల చేయాలన్నారు. జెడ్‌పీ చైర్‌పర్సన్ లాలంభవానీ బాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఈవో రమణమూర్తి, పప్పల చలపతిరావు, ఎంపీపీల అధ్యక్షుడు వినోద్‌రాజు జిల్లాస్థాయి జెడ్‌పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.



ఆటో చోదకుల సంబరాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 3 వేల రూపాయలు ట్యాక్స్ మినహాయించిన కారణంగా దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్ వరకు ఆటో డ్రైవర్లంతా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి మరింత కృషి చేయాలని ముఖ్యమంత్రికి విన్నవించారు.

అభివృద్ధి దిశగా ప్రసూతి వైద్య కేంద్రం



పార్కును ప్రారంభిస్తున్న కమిషనర్ హరి నారాయణన్

గోపాలపట్నం,న్యూస్‌లీడర్ : 68వ వార్డు గోపాలపట్నం ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేశారు ఆ పార్కును జీవీఎంసీ కమిషనర్ హరి నారాయణన్ ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్లు బం ధువులు సేద తీరడానికి ఈ పచ్చ నాన్న పార్కులో కూర్చోవడానికి కుర్చీల ను ఏర్పాట్లు చేశామని అలాగే ఆస్పత్రి కావలసిన అల్ట్రా స్కానింగ్‌మిషన్ రూ.15లక్షలతో ఆసుపత్రికి అందిస్తున్నామన్నారు అనుభవజ్ఞులైన ఈ ఆసు పత్రికి డాక్టర్లు ఉన్నారన్నారు సిజేరియన్ ఆపరేషన్లు కూడా జరుగుతున్నం దుకు సంతోషంగా ఉందన్నారు ఆసుపత్రి అంతగా అభివృద్ధి చెంద దానికికారణమై నా గణబాబు అభినంద నీయుడన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల భాస్కరరావు సభ్యులు దాడి వెంకట రమేష్ ఆసుపత్రి వైద్యులు గౌరీశ్వర దేశం నాయకులు నా రిపిన్ని సత్తిరాజు పిడుగు మంగ లక్ష్మి పాల్గొన్నారు

సిఏ విద్యార్థుల కోసం ఇగ్నో ప్రత్యేక డిగ్రీ, పీజీ కోర్సులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ఐసీఏఐ సహకారంతో సి.ఏ. చదువుతున్న, పాసైన విద్యార్థులకోసం ప్రత్యేక కోర్సులు అందిస్తోంది. ఇంటర్మీడియెట్ తరువాత సిపిటి. పాసై ఐ.పి.సి.సి.లో చేరిన విద్యార్థులకోసం బి.కాం. అకౌంటింగ్‌అండ్ ఫైనాన్సు కోర్సు, డిగ్రీ పూర్తి చేసి, సిఏ. ఫైనల్ పాసైన లేదా చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకమైన ఎం.కాం. ఫైనాన్సుకోర్సును ఇగ్నో అందిస్తోంది. బి.కాం. అకౌంటింగ్ ఫైనాన్సు కోర్సు చేరిన వారు ఇగ్నో నుండి కేవలం ఆరు కోర్సులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. మిగిలినవి వారు సి.ఏ.లో భాగంగా చదువుతున్న కోర్సులు ఉంటాయి. ఆ విధంగా సి.పి.టి. తరువాత ఇగ్నో ప్రత్యేక బి.కాం లో చేరినవారు వారి ఐ.పి.సి.సి పూర్తయ్యే సరికి ఇగ్నో నుండి బి.కాం కూడా పూర్తి చేయగలుగుతారు. ఐ.పి.సి.సి. పూర్తి అయిన తరువాత, సి.పి.టి., ఐ.పి.సి.సి., ఇగ్నో మార్కులు అన్నింటినీ కలిపి బి.కాం. డిగ్రీ ప్రదానం చేస్తారు. ఈ డిగ్రీ మిగిలిన అన్ని రకాల గ్రాడ్యుయేషన్‌లతోపాటు సమాన గుర్తింపు కలిగి ఉంటుంది. అలాగే డిగ్రీ చదివి, సి.ఏ. ఫైనల్ పాసైన లేదా చదువుతున్న విద్యార్థులకోసం ప్రత్యేకమైన ఎం.కాం. ఫైనాన్సు అండ్ టాక్సేషన్ కోర్సును ఇగ్నో అందిస్తోంది. ఈ కోర్సులో ఎం.కాం. లో చేరిన తరువాత ఇగ్నో నుండి 6 కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుంది. మిగిలిన కోర్సులు సిఏ ఫైనల్‌లో భాగంగా వారు చదివే కోర్సుల మార్కులను స్వీకరిస్తారు. ఈ రెంటినీ కలిపి సి.ఏ. పూర్తి అయిన తరువాత ఎం.కాం డిగ్రీ ప్రదానం చేస్తారు ఆసక్తి గల విద్యార్థులు అభ్యర్థులు ఆన్లైన్ విధానంలో కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి జనవరి 31లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. https://onlineadm ission.ign ou.ac.in/ad mission మరింత సమాచారంకోసం ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని (0891-2511200/(0891-25112 00/rcvisakhap-atnam@ig nou.ac.in)గానీ ఇగ్నో అధ్యయన కేంద్రాల్ని గానీ సంప్ర దించవంచాల్సిందిగా ప్రాంతీయసంచాలకులు డా.ఎస్. రాజారావు ఒక ప్రకటనలో కోరారు

ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు


- ఇంటర్ విద్యకు యాభై వసంతాలు
- విద్యాశాఖాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం
- విద్యా శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విద్యాశాఖ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్దుల శ్రేయస్సే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఇంటర్ విద్య యాభై వసంతాలు స్వర్ణోత్సవ వేడుకలు ఏయూ కన్వేన్షన్ హాలులో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిభిషన్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం విద్యాశాఖకు పెద్దపీట వేసిందన్నారు. గతంలో కన్నా అత్యదిక బడ్జేట్ కేటాయించిన ఘనత తమప్రభుత్వానిదేనన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటిలైజేషన్ తో మోడల్ స్కూల్స్ ఏర్పాటు, విద్యార్దుల విదేశీచదువులకు చేయూత, పేద వెనుకబడిన విద్యార్దులకు రాయితీలు, స్కాలర్‌షిప్‌లు తదితర అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్దులు ప్రధర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇంటర్ విద్యాబోర్డు ప్రిన్సిపల్ సెక్రటరీ బి ఉదయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పద్మశ్రీఅవార్డు గ్రహీత, విద్యావేత్త బీవీ మోహనరెడ్డి, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్, గేయరచయిత అనంతశ్రీరాం, ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరావు అధికసంఖ్యలో విద్యార్దులు పాల్గొన్నారు.

3వ రోజుకి చేరుకున్న చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగుల రిలే నిరాహరదీక్షలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలంటూ గత మూడు రోజులుగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చంద్రన్న సంచార చికిత్సా కాంట్రాక్ట్ ఉద్యోగులు రిలే నిరాహరదీక్షలు నిర్వహిస్తున్నారు. తక్షణమే జీవో 151 ప్రకారం వేతనాలు అమలు చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేయనున్నట్లు పాలక వర్గ సభ్యులు తెలిపారు.



25న 'జెండా ఊంచా రహే హమారా'



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వర్మరాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, హాసినీ ఎస్టేట్స్ , విశాఖ ఆటో ఫైనాన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'జెండా ఊంచా రహే హమారా' 25000 వేల త్రివర్ణ పతాకన్ని 10000 మంది విద్యార్థులతో జీవియంసీ సెంట్రల్ పార్క్ గాంధీ విగ్రహం వద్ద నుండి పార్క్ చుట్టూ ఫ్లాగ్ ర్యాలీ శుక్రవారం ఉదయం పది గంటలకు నిర్వహిస్తున్నారని ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా రాష్ట మానవ వనరుల శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు జిల్లాలో ప్రజా ప్రతినిధులు అధి కారులు రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు పాల్గంటారని రాజేటి బసవ కృష్ణ మూర్తి వీజేఎఫ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు హాసినీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.వి.వర్మరాజు మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి పెంపొం దించడానికి స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ కృషి అభినందనీయం అన్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు డా.సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నగర ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ కార్యవర్గ సభ్యులు గనిపె సునీల్ కుమార్, లండా అఖిల్ కుమార్, ఏలూరి నాగదీప్, కర్రి నరేష్, ఇషాక్ మొహమ్మద్,వినయ్, క్లారెన్స్ పాల్గొన్నారు

ఫిబ్రవరి 20, 21 తేదీలలో మున్సిపల్ రాష్ట్ర మహాసభలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీలనుంచి కార్మిక నాయకులు పాల్గొని మున్సిపల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటి అధ్యక్షులు ఆర్ శంకరరావు పిలుపునిచ్చారు. ఈ నెల 13న గాజువాకలో వేలాది మందితో మహా ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా జరగబోవు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కార్మికులు, నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సత్‌గీత్ టాలెంట్ హంట్ పోస్టర్ విడుదల



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి గంటాశ్రీనివాసరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రజల్లో వున్న టాలెంట్‌ను వెలికి తీయడానికి సత్‌గీత్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటాశ్రీనివాసరావు పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన సభ్యులను అభినందిస్తున్నా నన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రజల్లో దాగున్న కళలు బయటకు తీసే అవకాశముందన్నారు. భరతనాట్యం, కూచిపూడి, జానపద, వెస్టరన్, పాటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, కోలాటాలలో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ బహుమతులు అందచ యడమే కాకుండా పాల్గొన్న ప్రతిఒక్కరి సర్టిఫికెట్లు విడుదల చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈపోటీలు జనవరి 26 ఉదయం 8.30నుంచి ప్రారం భం అవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి బిహెచ్‌పివి కోలనీ,సుజాతనగర్, పెందుర్తి, విశాఖపట్నం వేదకలు కానున్నాయన్నారు. మరిన్ని వివరాలకు 98485 82829, 99664 85335 నెంబర్లనుసంప్రదించాలన్నారు

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత ఋతువు పుష్య మాసం బహుళ పక్షం

పంచమి సా.6-18 వరకు
ఉత్తర సా.4-26 వరకు
వర్జ్యం రా.12-21 నుండి 1-53 వరకు
దు.ము: ప. 8-42 నుండి 9-35 వరకు
పు.దు.ము మ. 12-22 నుండి 1-18 వరకు
రా.కా.ప 10-37 నుండి 12-11 వరకు

విశాఖపట్నం శుక్రవారం 25-1-2019

ఎలక్షన్‌ల సినిమా

ఎన్నికల సందడి మొదలైందంటే అది రాజకీయాల్లోనే కాదు, ఇండస్ట్రీలో కూడా చిన్నపాటి ప్రకంపన సృష్టిస్తుంది. హీరోలంతా 2 గ్రూపులుగా విడిపోతారు. కొందరు తటస్థంగా వ్యవహరిస్తే, మరికొందరు మాత్రం పూర్తిస్థాయి ప్రచారంలో దిగుతారు. మరి ఈసారి ఎవరు ఏ పార్టీకి మద్దతు ఇవ్వబోతున్నారు.అవిభక్త ఆంధ్రప్రదేశ్ రెండు ముక్కలైన సందర్భంగా వచ్చిన ఎన్నికలు కాబట్టి గత ఎన్నికల్లో స్టార్స్ పెద్దగా పాల్గొనలేదు. రాష్ట్ర రాజకీయాలు ఎలా మారుతాయి, పరిస్థితులు ఎలా ఉంటాయనే విషయంపై ఓ అంచనాకు రాలేక ఏ పార్టీకి కొమ్ముకాయకుండా స్తబ్ధుగా ఉండిపోయారు. అయితే ఈ ఐదేళ్లలో హీరోలకు కూడా ఓ క్లారిటీ వచ్చేసింది. దీంతో ఎవరు ఎటువైపు అనే ప్రశ్న తలెత్తుతోంది.ఎన్నికలు వస్తే మెగా కాంపౌండ్ వైపు ప్రశ్నార్థకంగా చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పెట్టారు. ఆ తర్వాత కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఇప్పుడు చిరు తమ్ముడు పవన్ జనసేన పార్టీ పెట్టారు. కాబట్టి ఎప్పుడు ఏ పార్టీ లైమ్ లైట్లో ఉంటే మెగా హీరోలంతా ఆ పార్టీవైపే ఉంటారనేది సుస్పష్టం.ఈసారి మెగాకాంపౌండ్ కు చెందిన 11 మంది హీరోలు పవన్ స్థాపించిన జనసేన వైపే ఉన్నారు. వీళ్లలో నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్ క్లియర్ గా తన అభిప్రాయాల్ని చెబుతున్నారు. పవన్ ఎప్పుడు కోరితే అప్పుడు ప్రచారానికి రావడానికి సిద్ధమని ప్రకటించారు. ఈ హీరోల్లో బన్నీ మాత్రమే కాస్త తేడాగా కనిపిస్తున్నాడు. అంతా ముందుకొచ్చినా బన్నీ మాత్రం ఎన్నికలకు దూరంగా ఉండే అవకాశం ఉంది. ఇక నందమూరి కుటుంబం విషయానికొస్తే, ఈ కుటుంబంలో చీలక ఉందనే విషయం ఓపెన్ సీక్రెట్. తామంతా ఒకటే అని వీళ్లకి ఎన్నిసార్లు చెబుతున్నా.. లోలోపల మాత్రం సమీకరణాలు, రాజకీయాలు మారిపోతుంటాయి. మొన్నటికిమొన్న తెలంగాణ ఎన్నికల సందర్భంగా సొంత అక్కకే ప్రచారం చేయకుండా దూరంగా ఉన్నాడు ఎన్టీఆర్. అలాంటిది ఏపీ ఎన్నికల్లో టీడీపీ తరపున ప్రచారం చేస్తాడంటే ఎవరూ నమ్మరు. అదే నిజం కూడా.ఎప్పట్లానే ఈసారి కూడా ఎన్నికలకు ఎన్టీఆర్ దూరం. ఈ కుటుంబం నుంచి నారారోహిత్ తప్పనిసరిగా ప్రచారంలోకి దిగుతాడు. ఎందుకో అందరికీ తెలిసిన విషయం. ఇక బాబాయ్ బాలయ్య కోసం కల్యాణ్ రామ్, తారకరత్న లాంటి హీరోలు ప్రచారం చేస్తారు. అయితే నందమూరి కుటుంబం నుంచి ఎన్టీఆర్ లేని ఎన్నికల ప్రచారాన్ని ఊహించుకోవడం కాస్త కష్టమే. మిగతావాళ్లెవరూ (బాలయ్యతో సహా) జనాలకు పెద్దగా ఆనరు.ఈసారి అక్కినేని కాంపౌండ్ పై మాత్రం అందరి దృష్టిపడింది. గత ఎన్నికల్లోనే జగన్ తరపున నాగార్జున రంగంలోకి దూకుతాడని అంతా అనుకున్నారు. కానీ అది జరగలేదు. గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ మద్దతు తీసుకొని ఎన్నికల్లో నెట్టుకొచ్చారు చంద్రబాబు. అయితే ఈసారి పవన్ తో పాటు టోటల్ ఇండస్ట్రీ మొత్తం బాబుకు దూరంగా ఉంటోంది. మరీ ముఖ్యంగా సినీలోకానికి తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్ అండగా నిలవడంతో హీరోలు, సినీ పెద్దలకు చంద్రబాబుతో పనిలేకుండా పోయింది. దీంతో ఏపీ ఎన్నికల్లో ఎవరికి మద్దతివ్వాలనే అంశంపై సినీతారలంతా ఇప్పుడు స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే పరిస్థితి ఏర్పడింది.

కాంగ్రెస్ పార్టీకి ఇపుడు చెడు రోజులు దాపురించాయి. గతంలో ఎన్నడూ చూడని గడ్డు పరిస్థితిని ఆ పార్టీ ఎదుర్కొంటోంది. ప్రజలు తిరస్కరించి పక్కన పెడితే ఫరవాలేదు అనుకోవచ్చును. కానీ, దేశంలో నాయకులు కూడా ఆ పార్టీని పక్కన పెట్టేస్తున్నారు. అది కూడా ఎన్నికల ముందే ఓ మూల కూర్చోమం టున్నారు. ఓ వైపు కేంద్రంలో మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న వారే కాంగ్రెస్ ను కూడా వద్దు అనడం వింతల్లోకెల్లా వింత. నిజానికి ఇప్పటికీ కూడా కాంగ్రెస్ దేశంలో పెద్ద పార్టీగా ఉంది. జాతీయ పార్టీగా ఉంది. పట్టుమని యాభై సీట్లు కూడా తెచ్చుకోలేని పార్టీలు ఇపుడు కాంగ్రెస్‌ను దూరం అంటు న్నాయంటే అవి వాటి బలం అనడం కంటే కాంగ్రెస్ అసమర్థతగా చెప్పడమే మేలు. సోని యాగాంధీ కాంగ్రెస్‌కు నాయకురాలుగా ఉన్న పుడు ఆ పార్టీ పరిస్థితి ఇంతకంటే గొప్పగా ఏం లేదు. అయినా ఆమె నాయకత్వాన్ని దేశం లోని చాలా పార్టీలు ఆమోదించాయి. అందుకే ఆమె యూపీఏ వన్, యూపీఏ టూ ప్రభుత్వాల ను ఏర్పాటుచేయగలిగారు. మరి, ఆమె చేతు ల్లో నుంచి రాహుల్ గాంధీ సారధ్యం తీసుకున్న తరువాత ఒక్కసారిగా వాతావరణం మారిపో యింది. రాహుల్‌ను ఇంకా పొలిటికల్ బేబీ గానే చూస్తున్నారు. ఆయనకు పరిపక్వత లేదంటు న్నారు. ఈ కారణంగానే లోక్ సభ ఎన్నికలకు ముందే రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా అంగీకరించడానికి కూటమిలోని అనేకపక్షాలు ఇష్టపడటం లేదు. ప్రతి ప్రాంతీయ పార్టీ అధినేతకు ప్రధానమంత్రి పదవిపై ఆసక్తి ఉంది. సంకీర్ణ ప్రభుత్వాలు పాలన సక్రమంగా కొనసా గిస్తాయా? లేదా? అన్న నమ్మ కం గతంలోనే ఓ స్పష్టత వచ్చింది. ఈ నేప థ్యంలో రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి అయ్యేందుకు కూటమిలోని పక్షాలే అభ్యం తరాలు చెప్పే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



రాహుల్‌కు ఆ యోగం లేదా..!?

ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, సుదీర్ఘకా లం దేశాన్ని ఏలిన పార్టీ. అతి పురాతనమైన పార్టీ, ఎందరో రాజకీయ నాయకులను తయారుచేసిన పార్టీ. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీకి విశేషణాలే. అటువంటి కాంగ్రె స్ పార్టీకి ఇపుడు చెడు రోజులు దాపురించాయి. గతం లో ఎన్నడూ చూడని గడ్డు పరిస్థితిని ఆ పార్టీ ఎదుర్కొం టోంది. ప్రజలు తిరస్కరించి పక్కన పెడితే ఫరవాలేదు అనుకోవచ్చును. కానీ, దేశంలో నాయకులు కూడా ఆ పార్టీని పక్కన పెట్టేస్తున్నారు. అది కూడా ఎన్నికల ముందే ఓ మూల కూర్చోమంటు న్నారు. ఓ వైపు కేం ద్రంలో మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న వారే కాంగ్రెస్‌ను కూడా వద్దు అనడం వింతల్లోకెల్లా వింత. నిజానికి ఇప్పటికీ కూడా కాంగ్రెస్ దేశంలో పెద్ద పార్టీగా ఉంది. జాతీయ పార్టీగా ఉంది. పట్టుమని యాభై సీట్లు కూడా తెచ్చుకోలేని పార్టీలు ఇపుడు కాంగ్రెస్‌ను దూరం అంటున్నాయంటే అవి వాటి బలం అనడం కంటే కాంగ్రెస్ అసమర్థతగా

చెప్పడమే మేలు. సోనియాగాంధీ కాంగ్రెస్‌కు నాయకురాలుగా ఉన్నపుడు ఆ పార్టీ పరిస్థితి ఇంత కంటే గొప్పగా ఏం లేదు. అయినా ఆమె నాయకత్వాన్ని దేశంలోని చాలా పార్టీలు ఆమోదించాయి. అందుకే ఆమె యూపీఏ వన్, యూపీఏ టూ ప్రభుత్వాలను ఏర్పాటుచేయగలిగారు. మరి, ఆమె చేతుల్లో నుంచి రాహుల్‌గాంధీ సారధ్యం తీసుకున్న తరువాత ఒక్కసారి గా వాతావరణం మారిపోయింది. రాహుల్‌ను ఇంకా పొలిటికల్ బేబీగానే చూస్తున్నారు. ఆయనకు పరిప క్వత లేదంటున్నారు. ఈ కారణం గానే లోక్ సభ ఎన్ని కలకు ముందే రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా అంగీకరించడానికి కూటమిలోని అనేకపక్షాలు ఇష్టప డటం లేదు. ప్రతి ప్రాంతీయ పార్టీ అధినేతకు ప్రధాన మంత్రి పదవిపై ఆసక్తి ఉంది. సంకీర్ణ ప్రభుత్వాలు పాలన సక్రమంగా కొనసాగిస్తాయా? లేదా? అన్న నమ్మకం గతంలోనే ఓ స్పష్టత వచ్చింది. ఈ నేపథ్యం లో రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి అయ్యేందుకు కూటమిలోని పక్షాలే అభ్యంతరాలు చెప్పే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో సత్తా చాటినా రాహుల్ కు ఆ యోగం పట్టే అవకాశం లేదన్నది విశ్లేషకుల అంచనా. లోక్ సభ ఎన్నికలకు ఇంకా ఎంతో సమయం లేదు. బీజేపీయేతర కూటమిలో అన్ని పక్షాలు ఎన్నికలకు ముందు చేరతాయన్న నమ్మకం మాత్రం లేదు. ఎన్నికల అనంతరమే కూటమి ఏర్పాటుకు అవకాశం ఉంటుం ది. అయితే లోక్ సభ ఎన్నికల్లో వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ రాణించగలిగితేనే ప్రధాని అభ్యర్థిని నిర్ణయించే శక్తి హస్తం పార్టీకి లభిస్తుంది. లేకుంటే తమకూట మిలోని పక్షాల మాటకు జై కొట్టక తప్పదు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నేతలు తాము ప్రధాని అభ్యర్థి రేసులో ఉన్నామని చేస్తున్న ప్రకటన కేవలం కూటమిలోనే కాదు యావత్ దేశ ప్రజల్లోనూ కొంత అయోమయానికి గురిచేస్తున్నాయి. మాజీ కేంద్రమంత్రి యశ్వంత్ సిన్హా సయితం తాను కూడా ప్రధాని రేసులో ఉన్నానని ప్రకటించడం ఇందుకు అద్దం పడుతుంది. "ప్రధాని అవకాశాలు ఎవరికైనా ఉండొచ్చు. నాకు కూడా" అని చేసిన వ్యాఖ్యలు కొంత గందరగోళంలోకి నెట్టేవిలానే కన్పిస్తున్నాయి. అంతేకాదు సీపీఎం నేత సీతారాం ఏచూరికి కూడా అవకాశాలున్నాయనడం చర్చకు దారి తీసింది. ఇక పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణ మూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ సయితం ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల కోల్ కత్తా జరిగిన ర్యాలీలో మమత తన సత్తా చాటారు. ప్రధాని అభ్యర్థిగా బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి సయితం దూకుడుగా ఉన్నారు. ఆమె ప్రధాని పదవిపైనే కన్నేశారన్నది అందరికీ తెలిసిన విషయమే. సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కు ఉత్తర్ ప్రదేశ్ ను అప్పగించి మాయావతి జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. కూటమిలో ఇప్పటివరకూ స్పష్టంగా రాహుల్ ప్రధాని అభ్యర్థి అని ప్రకటించింది ఒక్క డీఎంకే అధినేత స్టాలిన్ మాత్రమే. ఇక తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి చేసిన ప్రకటన కూడా సంచలనమే అయింది. మమత బెనర్జీకి కుమారస్వామి జై కొట్టారు. నిజానికి కుమారస్వామి కాంగ్రెస్ మద్దతుతోనే ముఖ్య మంత్రిగా కొనసాగుతున్నారు. ఆయన రాహుల్ కు మద్దతివ్వాల్సిందిపోయి మమతకు అండగా నిలవడం చర్చనీయాంశంగా మారింది. ఇక ఎన్సీపీ అధినేత శరద్ పవర్ కూడా వీలు దొరికితే ప్రధాని పదవిని దక్కించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నారు. మొత్తం మీద వచ్చే లోక్ సభ ఎన్నికలలో బీజేపీయేతర పార్టీలకు అధిక సీట్లు సాధించుకున్నా రాహుల్ గాంధీకి ప్రధాని అయ్యే యోగం లేదని ఇట్టే అర్థమవుతుంది. రాహుల్ కు వయసు, రాజకీయ అనుభవం అడ్డంకిగా మారనున్నాయన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. మరి, రాహుల్ జాతకంలో ప్రధాని అయ్యే అవకాశం లేదని కాంగ్రెస్‌కు, గాంధీ కుటుంబానికి కూడా అభిమానపాత్రులుగా ఉన్నవారు సైతం వేదాంతం వల్లె వేయడం విశేషం. ఆ గీత కనుక ఉంటే రెండు సార్లు యూపీఏ అధికారంలోకి వచ్చిన పుడే ఆయన ప్రధాని అయి ఉండేవారని, అపుడు కానిది ఇపుడు కానిస్తారా అని వారు మధనపడుతున్నారు. మొత్తానికి రాహుల్‌గాంధీ తప్పు చేశారన్నది కాంగ్రెస్‌లోని గాంధీ అభిమానుల మాట. కాంగ్రెస్ ప్రభ బాగా వెలుగుతున్న రోజులలో ప్రధాని పీఠాన్ని ఎక్కి దేశానికి నాయకత్వం వహించాల్సిన రాహుల్ ఇపుడు పిల్ల పార్టీల పక్కన చేరి నాకు మద్దతు ఇవ్వమని రాహుల్ అడగడం, వారు వద్దు పొమ్మనడం రెండూ కూడా రాహుల్‌కు, అంతకంటే ఎక్కువగా గాంధీ కుటుంబానికీ కూడా తీరని అవమానమేనంటున్నారు.

నిశ్శబ్దం నుంచి విప్లవం!

చివరికి అంటురోగాలు ప్రబలినా వైద్యులకు ఆదాయముండదు. ఇది మనకు వింతగా అనిపిస్తుంది. కానీ, ఈ విధానంలో అందరూ ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులందరూ కోరుకోవడం జరుగుతుంది. "మీ కొడుకుకు వచ్చిన మశూచి రోగాన్ని నయంచేసినా మీరు నాకు ఏమీ చెల్లించలేదు. ఈ విషయాన్ని మీకు ఎన్నిసార్లు గుర్తుచేసినా మీరు ఏమాత్రం పట్టించుకోలేదు"అన్నాడు వైద్యుడు ముల్లానసృద్దీన్‌తో."నాకు తెలుసయ్యా. కానీ, ఆ వ్యాధి అందరికీ వ్యాపించడానికి నా కొడుకే కారకుడు. వాడివల్ల నువ్వు చాలా డబ్బు సంపాదించావు. గట్టిగా మాట్లాడావంటే నేను న్యాయస్థానంలో నీపై దావావేస్తా. అప్పుడు నువ్వే నీ సంపాదనలో నాకు వాటా ఇవ్వాల్సి వస్తుంది" అన్నాడు ముల్లానసృద్దీన్. ముల్లానసృద్దీన్ అంచనా నిజమైంది.

అప్పటినుంచి ఆ వైద్యుడు ముల్లానసృద్దీన్‌ను కలవడం మానేశాడు. ఎందుకంటే, ముల్లానసృద్దీన్ అన్నట్లుగా ఆ వైద్యుడు చాలా డబ్బు గడించాడు. ఒక రకంగా ముల్లా నసృద్దీన్ వాదన సరిగానే ఉన్నప్పటికీ అతను అలా ఆ వైద్యుని బెదిరించేందుకు అవకాశమున్న విధానం చాలా తప్పు. పాశ్చాత్య దేశాలలో వైద్యుని వ్యాపారాన్ని 'మెడిసిన్'అంటే రోగానికి ఔషధ చికిత్సచేసే వైద్య శాస్త్రమని, దానినే తూర్పు దేశాలలో 'ఆయుర్వేదం' అంటే చక్కని ఆరోగ్యంతో హాయిగా, ఆనందంగా జీవించే జీవశాస్త్రమని అంటారు. తేడా తెలిసిందా!

కమ్యూన్‌లోని వారందరూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకునేందుకు కమ్యూన్ వైద్యునికి జీతం చెల్లించాలి. వారిలో ఎవరికి రోగమొచ్చినా ఆమేరకు వైద్యుని జీతంలో కోత విధించడం జరుగుతుంది. అందువల్ల అందరి ఆరోగ్యమే ఆ వైద్యుని వ్యాపారమవుతుంది.

అలాగే ప్లంబర్, ఇంజనీర్, ఎలక్ట్రీషియన్- ఇలా కమ్యూన్ అవసరాలను తీర్చేవారికి జీతాలిచ్చి పోషిస్తూ, వారి కాలపరిమితి ముగియగానే వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటుంది కమ్యూన్. ప్రతి సంవత్సరం కమ్యూన్ నిర్వహణ సభ్యులు మారుతూ ఉంటారు. అందువల్ల అధికారం కేంద్రీకృతమయే సమస్య తలెత్తదు. ఎవరికీ అధికారం శాశ్వతంకాదు కాబట్టి, ఎవరూ దానికి బానిస కాలేరు. పైగా, అధికారం ఎలాంటి వారినైనా తనకు బానిసగా చేసుకోగల అతి నీచమైన మత్తు పదార్థం. అయినా పనులు సవ్యంగా జరగాలంటే దానిని ఎవరో ఒకరికి ఇవ్వక తప్పదు. అందువల్ల దానిని కొద్ది మోతాదులో కొంత కాలం మాత్రమే ఇవ్వాలి తప్ప, ఎక్కువ కాలం ఎవరినీ అధికారంలో ఉంచకూడదు. అలా అందరూ చక్కగా ఎదిగేందుకు అందరికీ అవకాశమిస్తూ, అందరినీ ఎదగనివ్వాలి. అప్పుడు కమ్యూన్ చక్కగా అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతానికి, సమాజం గురించి పూర్తిగా మర్చిపోదాం. అది ఎలా ఉంటే మనకేంటి? దానితో మనకు పనిలేదు. అది ఉంటే ఉంటుంది, లేకపోతే నాశనమవుతుంది. ఉండాలనుకుంటే అది తన విధానాలను మార్చుకోక తప్పదు. అది లేకపోయినా మనకు ఎలాంటి నష్టం లేదు. కాబట్టి, దానితో ఎవరూ పోరాడకండి. దాని జోలికి ఎవరూ వెళ్ళకండి. దానిష్టమొచ్చినట్లు అది ఉంటుంది.

ఎందుకంటే, ప్రపంచ జనాభా చాలా పెరిగిపోయింది. ప్రస్తుతమున్న జనాభా లో నాలుగోవంతు జనాభా ఉంటే చాలు ఈ ప్రపంచానికి. కాబట్టి, కుళ్ళిన పాత భావాలతో కొత్తగా ఏమీ చెయ్యలేని, కనీసం తాముచేస్తున్న తప్పులు ఎంత హాని చేస్తున్నాయో కూడా తెలుసుకోలేని అంధులు మరణించాలనుకుంటే వారిని నిశ్శబ్దంగా మరణించనివ్వండి. అంతేకాని, వారిని ఎవరూ అడ్డుకోకండి.

దిన ఫలాలు

శుక్రవారం -25-1-2019

మేషం: కొత్తవారితో పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగులకు నూతన అవకాశాలు లభిస్తాయి. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. షేర్లలో లబ్ధి పొందుతారు.

వృషభం: సన్నిహితుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగులకు అనుకోని మార్పులు సంభవిస్తాయి.

మిథునం: చిన్ననాటి మిత్రులతో ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. సంతానానికి ఉద్యోగాలు, హోదాలు లభిస్తాయి. స్వల్ప ధనలాభ సూచన.

కర్కాటకం: ఇంటర్వ్యూల సమాచారం అందుతుంది. చేపట్టిన పనిలో పురోగతి సాధిస్తారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. అతిథులను కలుసుకుంటారు.

సింహ: కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తిచేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంసభ్యులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. కార్యక్రమాలకు శ్రీకారం.

తుల: దూర ప్రాంతాల నుంచి శుభవార్త వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుంచి ధన, వస్తులాభాలు పొందుతారు. ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుంది.

వృశ్చికం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి కొత్త ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

ధనుస్సు: బంధువులతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కడం కష్టమే. ఆస్తి వివాదాలు పరిష్కారం కావడంతో ఊరట లభిస్తుంది.

మకరం: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. జీవితభాగస్వామి నుంచి ధనలాభం పొందుతారు. బంధువుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది.

కుంభం : కొత్తవారితో పరిచయాలు పెరుగుతాయి. నూతన కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రారంభిస్తారు. ఆర్థిక లావా దేవీలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులు హోదాలు పొందుతారు.

మీనం: ప్రారంభించిన పనులను సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ఆరోగ్యం పట్ల, వాహనాలు నడిపే విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

హక్కులను గెలిచింది!



కార్మికురాలి వ్యక్తిగత విశ్వాసాలను లెక్క చేయకుండా ఆదివారం కూడా పని చేయాలన్నారు. మొదట్లో కొంత మినహాయింపు ఇచ్చిన తర్వాత హుకుం విధించారు. చివరికి ఉద్యోగం నుంచి తీసేశారు. కానీ చివరికి యాజమాన్యం ఆమెకు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చింది.

మేరీ జీన్ అనే మహిళా ఫ్లోరిడాకు చెందిన వ్యక్తి. అక్కడే ఓ హోటల్‌లో గిన్నెలు కడుగుతూ పదేండ్లుగా జీవనం సాగిస్తున్నది. ప్రతి ఆదివారం మిషనరీ స్కూల్‌లో పిల్లలతో గడిపేందుకు ఇష్టపడేది.

దీంతో ఆమె హోటల్ నుంచి అనుమతి తీసుకొని ఆదివారం సెలవు తీసుకునేది. కానీ ఒక్కోసారి హోటల్ యాజమాన్యం ఒత్తిడి వల్ల ఆదివారం కూడా పనిలోకి వచ్చేది. ఇదిలా కొనసాగడం చూసి మేరీ తీవ్ర అసంతృప్తికి గురైంది. ఆమె తన విశ్వాసాలను, మతాచారాలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చింది. చర్చి ఫాదర్ కూడా ఓ దశలో యాజమాన్యానికి ఉత్తరం రాసి విన్నవించుకున్నారు. అప్పటి నుంచి మినహాయింపు ఉన్నా 2016లో కిచెన్ మేనేజర్ తీవ్ర ఒత్తిడికి గురిచేశాడు. మేరీ నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నదనే నెపంతో ఆమెను ఉద్యోగం నుంచి తీసే శారు. దీంతో మేరీ చూస్తూ కూర్చోలేదు. న్యాయస్థానాన్ని ఆశ్ర యించింది. కనీస పనిదినాలకంటే ఎక్కువ హోటల్ యాజమాన్యం పని చేయిస్తు న్నారనీ, తన మత విశ్వాసాలను లెక్క చేయ కుండా వ్యవహరిస్తున్నారని కేసు వేసింది. దీంతో స్పందించి న్యాయస్థానం సదరు హోటల్‌కు భారీ జరిమానా విధించింది.

మేరీకి 21.5 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 150 కోట్లు) నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మేరీని మానసికంగా ఇబ్బందులు పెట్టినందుకు, సెలవుల్లో కోల్పోయిన వేతనాన్ని, ఇతర నష్టాలకు కలిపి ఈ మొత్తాన్ని చెల్లించాలని న్యాయ సంఘం హెచ్చరించింది.

చరిత్రలో ఈరోజు -25

1736 : సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త మరియు ఖగోళ శాస్త్రజ్ఞుడు జోసెఫ్ లూయిస్ లెగ్రాంజ్ జననం.

1882 : ఇంగ్లీష్ రచయిత, ప్రచురణకర్త, కథానికల రచయిత వర్జీనియా వూల్ఫ్ జననం.

1925 : ప్రముఖ హేతువాది, సంఘ సంస్కర్త. పి. అచ్యుతరాం జననం.

1954 : ప్రముఖ హేతువాది, మానవవాది ఎం.ఎన్.రాయ్ మరణం.

1980: విశ్వమాత మదర్ థెరీసా ను భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించింది.

2004: అమెరికా ప్రయోగించిన ఆపర్చ్యునిటీ వ్యోమ నౌక అంగారక గ్రహం మీద క్షేమంగా దిగింది.

1918 : ప్రసిద్ధ కవి, హేతువాది చలనచిత్ర సంభాషణ రచయిత కొండవీటి వెంకటకవి జననం. వీరు గుంటూరు జిల్లా విప్పర్ల (క్రోసూరు) గ్రామంలో జన్మించారు. వీరు నారాయణ, శేషమ్మ దంపతులకు జనవరి 25, 1918 సంవత్సరంలో జన్మించారు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసము తండ్రివద్ద జరిగింది. ఆ తరువాత నరికొండ నమ్మాళరాజు వద్ద సంస్కృత కావ్య పఠనము చేశారు. చిటిగూడూరు నరసింహ సంస్కృత కళాశాలలో చేరి దువ్వూరు వెంకటశాస్త్రిగారి శిశులై



బాషా ప్రావిణపట్టా పొందారు. 1936లో కిసాన్ కాంగ్రేసుకు సహాయ కార్యదర్శిగా పనిచేశాడు. 1944-45లో శరభయ్యగుప్త హైస్కూల్లో తెలుగు పండితునిగా ఉద్యోగం ప్రారంభించారు. 1946 నుండి 1952 వరకు వెంకటకవి జిల్లా మాచర్లలో బోర్డు ఉన్నతపాఠశాలలో తెలుగు పండితునిగా పనిచేశాడు. బాబా లను విమర్శిస్తూ ఉపన్యాసాలిచ్చారు. ఈనాడు, లో అనేక వ్యాసాలు రాశారు. 1952నుంచి పొన్నూరు భావనారాయణ స్వామి వారి సంస్కృత కళాశాలలో ఆంధ్రఉపన్యాసకులుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. కవితా రచనకు తన 14వ ఏటనే శ్రీకారం చుట్టిన వీరు అనేక గ్రంథాలు రచించారు. 1932లో వీరు కర్షకా! శతకాన్ని రచించారు. ఇది మూడు ముద్రణలు పొందింది. 1942లో "హితభోద"రచించారు. 1940లో "చేన్నకేసవశతకం" వెలువరించారు. దివంగతులైన ప్రముఖుల గురించి దివ్య స్మృతులు 1954లో వీరు నెహ్రూ చరిత్ర మొదటి భాగం ప్రకటిస్తూ తాము బహుళ ప్రబంధయుతుడని పేర్కొన్నారు.

మహాభారతం

తనని శల్యుడు చిన్న చూపు చూసి, అనరాని మాటల నడం భరించలేకపోయాడు కర్ణుడు. అతనికి పరశురాముని శాపం, బ్రాహ్మణోత్తముని శాపం గుర్తుకు రాసాగాయి. బ్రా హ్మణుణ్ణి అని చెప్పుకుని పరశురాముని దగ్గర శిష్యునిగా చేరినందుకు భరించలేని శాపాగ్నిని మూటగట్టుకోవాల్సి వచ్చింది. తగిన సమయంలో బ్రహ్మాస్త్రం గుర్తుకు రాదని శపించాడు పరశురాముడు. పైగా మృత్యుముఖంలో ఉన్న ప్పుడే గుర్తుకు వస్తుందన్నాడు. భార్గవాస్త్రం కూడా అంతే! కష్టకాలంలో గుర్తుకు రాదని శపించాడు. బ్రాహ్మణోత్తముని శాపం గుర్తుకు రాసాగింది కర్ణునికి.పరశురాముని వద్ద శిష్యునిగా ఉన్న రోజుల్లోనే అభ్యాసం కోసం వివిధ బాణాలు ప్రయోగిస్తుంటే...ఊహాకందనంతగా గోవు ఒకటి అటుగా వచ్చింది. బాణానికి బలి అయింది. చనిపోయింది. ఆ గోవు ఓ బ్రాహ్మణునిది. అతను పరుగున పరుగున వచ్చాడప్పుడు. నేల కూలిన గోవుని, కర్ణుని మార్చి మార్చి చూశాడు. అగ్గిలా భగ్గుమన్నాడు. "దుర్మార్గుడా! ఈ గోవు నా హోమధేనువు సంతతి. కన్నూ మిన్నూ కానక పొట్టన పెట్టుకున్నావు. ఇందుకు శిక్షేంటో తెలుసా? యుద్ధరంగంలో మహోత్సాహంతో నువ్వున్నప్పుడు నీ రథచక్రాలు నేలలో కూరుకుపోతాయి! ఎవరు నీ ప్రధాన శత్రువో, ఎవరినయితే చంపాలని నువ్వు ఉవ్విళ్ళూరుతున్నావో ఆ వీరుని చేతిలోనే నువ్వు మరణిస్తావు. ఇది నా శాపం" అన్నాడు బ్రాహ్మణుడు. శాపం ఉపసంహరించాల్సిందిగా కాళ్ళా వేళ్ళా పడ్డాడు కర్ణుడు. పరిపరి విధాల బ్రతిమలాడాడు. బ్రాహ్మణుడు రవంతయినా శాంతించలేదు. కర్ణుడు ప్రాథేయపడుతున్న కొలది అతను మరింతగా ప్రజ్వరిల్లాడు. తిట్టి తిట్టి, కసరి కసరి అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.-బాధగా నవ్వుకున్నాడు కర్ణుడు. అంతలో అతనికి బ్రహ్మాస్త్రం గుర్తుకు రాసాగింది.

"శల్యనరపతీ! బ్రహ్మాస్త్రం స్ఫురిస్తున్నది. అర్జునుడు ఉన్న వైపు రథాన్ని పోనీయ్! అతని అంతు చూస్తాను"



కుమారుల సాయంతో చెలరేగిన కర్ణుడు

అన్నాడు కర్ణుడు. శల్యుడు రథాన్ని ముందుకుపోనిచ్చాడు. ఇంతవరకు మౌనంగా ఉండి ఇప్పుడు ఇలా కర్ణుడు మాట్లాడడం వెనుక, తనకున్న శాపాలను గురించి చెప్పడం వెనుక అతను బాగా తల్లడిల్లుతున్నాడని ఊహించాడు శల్యుడు. అర్జునుని తను పదేపదే పొగడడంతో కర్ణుని గుండె నిబ్బరం నశించిందనుకున్నాడతను. అలా నశించిన పక్షంలో ధర్మరాజుకి తానిచ్చిన వరం సఫలమయినట్టేనని తృప్తి చెందాడు. ఇలా అన్నాడు."కర్ణా! అర్జునుని అంతు చూడడం నీవల్ల కాదు. నీలాంటి పదివేల మంది సూతపుత్రులు ఒక్కటై వచ్చినా అర్జునుని ఏమీ చేయలేరు""శల్యనరనాథా" క్రోధావేశంతో గట్టిగా అరిచాడు కర్ణుడు."మద్రదేశీయులు మహాపాపాత్ములని అంతా అంటారు. వారికి నువ్వు రాజువి. చీఛీ! మహారథికులతో ఎలా మాట్లాడాలో ముందు తెలుసుకో""రథికుడివో మహారథికుడివో నీ గురించి భీష్ముడు బాగానే చెప్పాడానాడు. మరిచిపోయావా? మీ అంగదేశస్థులు మాత్రం గొప్పవారా? అవసరానికి ఎంతటి ఆత్మీయులనైనా పరిత్యజిస్తారు. వారికి నువ్వు రాజువి. ఎదుటి వారిని వేలెత్తి చూపించే ముందు మనం ఏమిటన్నది ముందు తెలుసుకోవడం మంచిది" అన్నాడు శల్యుడు. చాటుగా నవ్వుకున్నాడు. ఇదంతా అల్లంత దూరం నుండి గమనించిన దుర్యోధనుడు గబగబా అక్కడికి చేరుకున్నాడు. ఒకరినొకరు మాటలతో హింసించకుంటున్న కర్ణ మద్రేశ్వరులను చేర పిలిచాడు. కర్ణుని బ్రతిమలాడుకున్నాడు. శల్యునికి చేతులెత్తి నమస్కరించాడు. పరస్పరాధిక్షేపణ విరమించాల్సిందిగా వేడుకున్నాడు."సరే మహారాజా" అన్నాడు కర్ణుడు. "శల్యనరనాథా! పద! రథాన్ని పోనీయ్" అన్నాడు. శల్యుడు రథాన్ని ముందుకు పోనిచ్చాడు. ఝంఝూమారుత వేగంతో రథం పరుగుదీస్తోంది.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
5
విశాఖపట్నం
శుక్రవారం 25-1-2019

అగ్ని ప్రమాదంలో నాలుగు పశువుల మృతి


దగ్ధమైన పశువుల పాక, పశువులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో ఒమ్మలి గ్రామంలో గురువారం తాటి కొండ రాజబాబుకు చెందిన పశువుల పాక, నాలుగు పశువులు, గడ్డిమేటు అగ్ని ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి. మాడుగులకు చెందిన అగ్నిమాపక అధికారి ఐఏఎస్ఎన్ రాజు ఆధ్వ ర్యంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

రైల్వేస్టేషన్‌లో డీఆర్ఎం తనిఖీలు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
లక్ష్మీదేవిపేట నుంచి రైల్వే ట్రాక్ దాటి వచ్చేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, త్వరలోనే ఇక్కడ పుట్‌ఓవర్ బ్రిడ్జిని ప్రారంభిస్తామని, దానికి గాను కోటి 75లక్షల రూపాయలు మంజూరయ్యాయని త్వరలో ప్రారంభిస్తామని దక్షిణమధ్య రైల్వే డీఆర్ఎం ఆర్.ధనుంజయ్‌రావు అన్నారు. గురువారం రైల్వేస్టేషన్ వైటింగ్ హాలులో విలేకరులతో మాట్లాడుతూ సామాజిక, సాంకేతిక, ప్రజా ఉపయోగాల తనిఖీల్లో భాగంగా దువ్వాడ నుంచి విజయవాడ వరకు రైల్వే ట్రాక్‌లు, సేఫ్టీలు సాధారణ తనిఖీల్లో భాగంగా ఆధునీకరణ చేసిన కార్యాలయాలు తనిఖీ చేసుకుంటూ వస్తున్నామని దీనిలో అనకాపల్లి ప్రధానస్టేషన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, వచ్చే నెలనాటికి పూర్తి కానున్నాయని, అయితే ఏ స్టేషన్‌లో కూడా ఒక మతపరమైన నిర్మాణాలు చేపట్టడంలేదని, అయితే ఇక్కడ ప్రాధాన్యత ఉన్న బౌద్ధ దేవాలయం, నూకాంబిక దేవాలయాల నమూనాలను మాత్రమే ఉట్టి పడే విధంగా నిర్మాణం జరుగుతాయన్నారు. రెండవ నంబర్ ప్లాట్ ఫారంపై పుడ్‌కోర్టు ఏర్పాటుపై త్వరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ రిజర్వేషన్ కౌంటర్ ఎక్కువగా రద్దీగా ఉంటుందని, తాత్కల్ బుకింగ్ సమయంలో మరో రెండవ కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తుని - కొత్తవలస లైన్ ప్రతిపాదనలో ఉందని, కేంద్రం నిధులు మంజూరు చేస్తే పనులు ప్రారంభం అవుతాయన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 44శాతం ఆదాయం పెరిగిందని, 3,865కోట్లు ఆదాయం పెరిగిందన్నారు. 2021నాటికి మూడువేల కోట్లతో విజయవాడ డివిజన్ పరిధిలో పలుచోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. విజయవాడ – విశాఖపట్నంకు మూడవ లైన్ ప్రతిపాదన పెట్టారన్నారు. అనకాపల్లి స్టేషన్ పరిధిలో అభివృద్ధి చేయవలసిన వాటి కంటే ఎక్కువే చేశామన్నారు. తుని, ఎలమంచిలి, నర్సీపట్నం అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ ఇంజనీరింగ్ విభాగం సభ్యులు సూర్యనారాయణ, రామారావు, వీవీ రమణ, భాస్కరరెడ్డి, నరేంద్రకుమార్ బృందం పాల్గొన్నారు.


తనిఖీ చేస్తున్న డీఆర్ఎం ధనుంజయ్‌రావు

అన్ని స్థానాల్లోనూ జనసేన పోటీ

- ❖ వామపక్షాలతోనే మాకు పొత్తు
- ❖ ఊహాగానాలు నమ్మవద్దు
- ❖ జనసేన సీనియర్ నాయకుడు మాదాసు గంగాధరం

చోడవరం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ స్థానాల్లోను, 25ఎంపీ స్థానాల్లోను వామపక్షాలతో కలిపి జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు గంగాధరం అన్నారు. గురువారం ఉదయం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ నాయకులు పివిఎస్ఎన్.రాజు అధ్యక్షతన కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఊహాగానాలు నమ్మవద్దని ప్రధాన రెండు పార్టీలు మాతో పొత్తు మాతో పొత్తు అంటూ చెప్పుకొంటున్నాయని, తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని, వామపక్షాలతో కలిసి పోటీ చేస్తామని తెలిపారు. కొంతమంది ప్రజారాజ్యం పార్టీతో జనసేన పార్టీని పోల్చుతున్నారని అలా అనుకునేవారికి ఈఏడాది ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చూపిస్తామన్నారు. పవన్‌కళ్యాణ్‌కు పదవులపై ఆశ లేదని అదే ఉంటే 2014 ఎన్నికల్లోనే తెలుగుదేశంతో పొత్తు ఏర్పడినపుడు పదవులు తీసుకునేవారని ఆయన తెలిపారు. పవన్‌కళ్యాణ్‌కు ఉత్తరాంధ్రపై ప్రత్యేక అభిమానం ఉందని, సినీనటుడిగా ఈ ప్రాంతంలో పర్యటించినపుడు సమస్యలను అడిగి తెలుసుకునేవారని, వాటి పరిష్కారానికి కృషిచేయడం ఆయన ప్రధాన లక్ష్యమన్నారు. చోడవరం నియోజకవర్గంలో 18వేల మంది కార్యకర్తలు సభ్యత్వం పొందారని ఎటువంటి ప్రచారం లేకుండానే స్వచ్ఛందంగానే సభ్యత్వం పొందుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీలో అవినీతి పేరుకుపోయిందని, రాష్ట్రంలో లోకేష్‌బాబు అవినీతి మరింత పెరిగిందని, దీంతో ఆ పార్టీతో పొత్తు విరమించారన్నారు. అలాగే జగన్ అసెంబ్లీకి పోకుండా పాదయాత్రతో సరిపెట్టారని, సమస్యలను అసెంబ్లీలో నిలదీయకుంటే ఎలా పరిష్కారం అవుతాయని ఆయన ప్రశ్నించారు. రెండు పార్టీల కుట్రతో తెరచాటు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అనంతరం పార్టీ గుర్తు గ్లాసును కార్యకర్తలకు చూపించారు. అలాగే జనసేన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పాల్గొన్న ప్రతీ కార్యకర్తకు ఉచితంగా గాజుగ్లాసు, క్యాలెండర్‌లను పివిఎస్ఎన్.రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తంశెట్టి కృష్ణారావు, పార్టీ అధికార ప్రతినిధి పి.పార్థసారధి, జనసేన నియోజకవర్గ నాయకులు పివిఎస్ఎన్.రాజు, జెర్రిపోతుల నానాజీ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాదాసు గంగాధర్

సుస్థిరపాలనకే జనసేన - బాక్సైట్ జోలికి వస్తే ముప్పే

పాడేరులో గళమెత్తిన జనసేన నేత

ఫలించిన బాలరాజు కృషి

పాడేరు, న్యూస్‌లీడర్: గిరిజన ప్రాంత సమస్యలను పూర్తిగా పరిష్కరించే దిశలోనే జనసేన పార్టీ కృషిచేస్తుందని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టంచేసారు. పాడేరులో మాజీ మంత్రి బాలరాజు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు శ్రీకార సభను ఆయన ప్రారంభించనట్టు ఈ సందర్భంగా స్పష్టంఅయ్యింది. గిరిజన ప్రాంతంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని అయితే వాటిని పరిష్కరించడంలో గిరిజనులకు సమర్ధవంతమైన పాలనను అందించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. ముఖ్యంగా గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేలా బాక్సైట్ తవ్వకాలను చేపట్టడం దుర్మార్గమని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధికారంలోనికి వస్తే సుస్థిర పాలనను అందించడమే కాకుండా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పూర్తిగా రూపుమాపుతామని హామీ ఇచ్చారు. అలాగే నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే యువనేతలు కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమలు మృతిచెందారని ఆయన ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. ఈ పరిణామానికి ముఖ్యమంత్రే బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. అక్రమ మైనింగ్‌లో వైసిపి నేతలు ఉన్నారని ఆయన అన్నారు. ఉపాధి అవకాశాలు కరువైన నేపథ్యంలో అమాయక గిరిజనుతో గంజాయి సాగును, నిరుద్యోగ యువతతో గంజాయి రవాణాను చేయిస్తూ బడావ్యాపారులు బాగుపడుతున్నారని. జనసేన పార్టీ అధికారంలోనికి వస్తే ఇటువంటి సమస్యలను రూపుమాపడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఐ.టి.డి.ఎ. స్తాపించి 30 ఏళ్ళు పైబడుతున్నా ఇప్పటివరకు గిరిజనులకు సాగునీరు, త్రాగునీరు అందించడంలో విఫలం కావడం చూస్తే గిరిజనుల సంక్షేమాన్ని ఏవిధంగా పాలకులు అమలుచేస్తున్నారో అవగతమవుతుందని అన్నారు. పవన్ పర్యటన కోసం రెండు రోజులనుండి బాలరాజు చేసిన కృషి ఫలించినట్టయ్యింది. పవనే సిఎం అంటూ గళమెత్తిన జనఘోష నడుమ పవన్ ప్రసంగం ముగిసింది.

పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచాలి


పంపిణీకి సిద్ధమైన చెత్త సేకరణ బకెట్లు

సబ్బవరం, న్యూస్‌లీడర్: సబ్బవరం మండలంలో గల 24 పంచాయతీలను పారిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలు సహకరించాలని పంచాయతీ ఈవో రఘు గురువారం కోరారు. ఈ మేరకు సబ్బవరం మేజర్ పంచాయతీలో గల 3,550 గడపలకు సంబంధించి ఏడువేలు చెత్త శుభ్రంచేసే బకెట్లను పంచాయతీ స్వీపర్ల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ ఈవో రఘు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో తడిచెత్త, పొడిచెత్త కార్యక్రమం ద్వారా చెత్తను బకెట్ల ద్వారా సేకరించి వాటిని డంపింగ్‌యార్డుకు తరలించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే సబ్బవరంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి సహకరించి తడిచెత్త, పొడిచెత్తలను వారికి అందజేసిన బకెట్లల్లో వేర్వేరుగా ఉంచాలని, ప్రతీ వెయ్యి గడపలకు గ్రీన్ అంబాసడర్ నియమించడం జరిగిందని, తొట్టి సైకిళ్ల ద్వారా సేకరించడం జరుగుతుందన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హొదా పాటు విభజన హామీలు చట్టాన్ని అమలుచేసే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ ఐఆర్ గంగాధర్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి మొగలపల్లి సుబ్బారావు, అనకాపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వెలుగుల బాబూరావు, ప్రధాన కార్యదర్శి ఎగ్గాడ భాస్కర రావు, కోశాధికారి గౌరీపట్నంపు గున్నబాబు, మండల కమిటీ నాయకులు ఉండ్రు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

సీఐలు తాతారావు, కిరణ్‌కుమార్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఈ నెల 26న జరగనున్న శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా ఎటువంటి అశ్లీలనృత్యాలను ప్రదర్శించరాదని పట్టణ సీఐ తాతారావు, ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్‌లు తెలిపారు. గురువారం ఉదయం గవరపాలెం శ్రీగౌరీపరమేశ్వరుల ఆలయం వద్ద కమిటీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతీ స్టేజ్ వద్ద డోన్ కెమేరాలతో పర్యవేక్షణ చేయనున్నట్లు వీరు తెలిపారు. ఏ స్టేజ్ వద్దనైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఆ స్టేజ్ నిర్వాహకులనే బాధ్యత వహించాల్సి ఉంటుందని వీరు అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాన్ని నిర్వహించేందుక కమిటీ ప్రతినిధులు సహకారం అందించాలని పట్టణ సీఐ తాతారావు, ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. అంతకు ముందు సీఐలు తాతారావు, కిరణ్‌కుమార్‌లు గౌరీపరమేశ్వరులను దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కొణతాల మురళీకృష్ణ, కొణతాల మహాలక్ష్మి నాయుడు, కొణతాల శ్రీనివాసరావు, పీవీ రమణ, దాడి కృష్ణ, కొణతాల ప్రసాద్, మద్దాల శంకర్రావు, పెంటకోట నాయుడు, బుద్ద భూలోకనాయుడు తదితరులు పాల్గొన్నారు.


గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న సీఐ కిరణ్‌కుమార్, తాతారావు

4వ రోజు శ్రీసౌర పంచాయతన మహాయాగం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: శ్రీగౌరీ పంచాయతన దేవాలయం ఆవరణలో 75వ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీసౌర పంచాయతన మహాయాగ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శతాధిక దేవాలయ ప్రతిష్టాపకులు, రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పూజా కార్యక్రమాలలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉపన్యాసకులు శ్రీమాన్ సుదర్శనం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 5.30నిముషాల నుంచి రాత్రి 8.40నిముషాల వరకు నిత్య పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు (ఎస్ఎల్‌జీటీ), కార్యదర్శి బొడ్డేటి రామసత్యనారాయణ, శరగడం జగదీష్, ఆళ్ల వెంకట సత్యప్రసాద్, దొడ్డి నూక అప్పారావు, మళ్ల సూర్య ప్రకాశరావు, గౌరీసేవా సంఘం మాజీ అధ్యక్షులు పెంటకోట సుబ్రహ్మణ్యం, కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్), కొణతాల రమణ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


మహాయాగంలో పాల్గొన్న జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి జగదీష్, ఆలయ కమిటీ ప్రతినిధులు

ప్రత్యేక హోదాను తక్షణమే ప్రకటించాలి

- పోలవరం ప్రాజెక్టు ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరించాలి
- ఈ నెల 27న ఛలో ఢిల్లీ జనఘోష రైలు యాత్ర
- ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఆంధ్రుల జనఘోష కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వానికి గట్టిగా వినిపించడానికి ఈ నెల 27న ఛలో ఢిల్లీ జనఘోష రైలు యాత్రను ఉత్తరాంధ్రా చర్చావేదిక తరుపున చేపడుతున్నామని వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ అన్నారు. గురువారం ఉదయం రింగురోడ్డులో గల కొణతాల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటయిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అంతకన్నా ముందే ఢిల్లీ వెళ్లి వివిధ ప్రతిపక్షాల నాయకులకు బీజేపీ ప్రభుత్వం దృష్టికి ఆంధ్రుల జనఘోషను తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ రైలుయాత్రను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఆంధ్రులపట్ల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న పక్షపాత దోరణికి నిరసనగా నల్లదుస్తులు ధరించి కేంద్ర మంత్రులను పార్లమెంట్‌లోని వివిధ రాజకీయ పార్టీల ఫ్లోర్‌లీడర్లను, రాష్ట్ర ఎంపీలను కలిసి వినతిపత్రాలను సమర్పించి వారిపైన ఒత్తిడి తీసుకొచ్చి వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఆంధ్రా ప్రాంతానికి న్యాయం చేయడం జరిగే విధంగా పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హక్కులు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ 2014 ఫిబ్రవరి 20న రాజ్యసభ సాక్షిగా ఇచ్చిన హామీలను 2014 ఎన్నికల సమయంలో భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్‌కు మ్యానిఫెస్టోలో పొంది పరిచిన అంశాలు ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. వీటిని సాధించడం కోసం ఈ జనఘోష రైలు యాత్ర అని ఆయన అన్నారు. ప్రత్యేక హొదా ఆంధ్రుల హక్కు అని, తక్షణమే బీజేపీ ప్రభుత్వం పన్నుల రాయితీతో కూడిన ప్రత్యేక హొదాను ప్రకటించాలన్నారు. ఉత్తరాంధ్రకు 15వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీని కేంద్ర తక్షణమే ప్రకటించి, పోలవరం ప్రాజెక్టు ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించాలన్నారు. విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రిని విశాఖపట్నంలో ప్రారంభించాలన్నారు. హైకోర్టు బెంచ్‌లను విశాఖ, రాయలసీయలో ఏర్పాటు చేయాలన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలకు బుందేల్‌ఖండ్, బోలంగిరీ, కలహండీ, ఖొరాపుట్ తరహా ప్యాకేజీని తక్షణమే ప్రకటించాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతా రామకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు పీవీజీ కుమార్, కాండ్రేగుల చందు, ఆళ్ల రాము, చదరం నాగేశ్వరరావు, దాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ

బాల్య వివాహాలు అరికట్టాలి


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: బాల్య వివాహాలను అరికట్టాలంటూ ఐసీడీఎస్ పీవో జి.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా సమతా సొసైటీ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో మాడుగుల బస్టాండ్ ఆవరణలో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి బాల్య వివాహాలు అరికట్టాలి, ఆడపిల్లలను కాపాడుకోవాలి, 21 సంవత్సరాలు వచ్చే వరకు వివాహాలు చేయవద్దంటూ విద్యార్థినివిద్యార్థులచే నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎం.రాజేశ్వరి, డి.పద్మావతి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమతా సొసైటీ సభ్యులు పి.పెద్దింటమ్మ, కె.లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.జగన్నాథరావు, కె.బాలామణితో పాటు అంగన్వాడీ కార్యకర్తలతో పాటు ఒమ్మలి, గాదిరాయికు చెందిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలి


ఐసీడీఎస్ అర్బన్-1 రాజేశ్వరి

ఎన్ఏడి, న్యూస్‌లీడర్:



ఆడపిల్లకు ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే బాద్యత మనందరిపై ఉందని ఆదిశగా బాలికల తల్లి దండ్రులు కృషి చేయలని ఐసిడిఎస్ అర్బన్ -1 సూపర్వైజర్ రాజేశ్వరి పెర్కొన్నారు. ఈమేరకు జాతీయ బాలికల దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం కైలసాపురం పోర్ట్ స్కూల్ వద్ద నిర్వహించిన భేటి బచావో – భేటి పడవో (ఆడపిల్లలను రక్షిసాధం ఆడపిల్లలను చదివిధం) కార్యక్రమంలో భాగంగా విధ్యార్థులకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లడుతూ ఆడ పిల్లలను భారంగా భావిస్తున్న పరిస్థితుల నుంచి వారికి రక్షణ కల్పించడంతోపాటుగా సమాజంలో వారి ఆవశ్యకత, చదువుకోవడం వలన కలిగే ప్రయోజనం గురించి అందరికీ విస్తరించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం భేటి బచావో – భేటి పడవో కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: ఎన్ఏడీ జంక్షన్ స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ ఇందిరా ప్రియదర్శిని కాలనీ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి (వృద్ధుడు) చెందాడు. స్థానిక ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సమాచారం మేరకు గురువారం వేకువజామున జరిగిన ఈ సంఘటనలో ఓ దుకాణం ముందు 70 ఏళ్ల వయసు గల వృద్ధుడు చనిపోయాడు. అయితే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పలు రోజులుగా ఇదే ప్రాంతంలో వృద్ధుడు యాచకుడిగా భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించేవాడని అనారోగ్య రీత్యా చలికి తట్టుకోలేక చనిపోయి ఉండవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ సిఐ జెర్రీ పోతుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ కేసు నమోదు చేశారు. ఈ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్‌కు తరలించారు.

కోస్టల్ కారిడార్ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

రైతుల ఆందోళన

నక్కపల్లి, న్యూస్‌లీడర్: కోస్టల్ కారిడార్‌లో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రమైన నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నష్ట పరిహారంపై రైతులు ఆందోళన చేపట్టారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం కోస్టల్ కారిడార్‌లో నష్టపోయిన రైతులకు జిరాయితీ భూములతో పాటు డిఫారం పట్టా భూములు కూడా నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. 2018 మార్చి 31నాటికి కోస్టల్ కారిడార్‌లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని నర్సీపట్నం ఆర్డీవో చెప్పారని, అయినా సరే రైతులకు ఇంతవరకు ఎటువంటి న్యాయం జరగలేదని వీసం రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, తహశీల్దార్‌కు జయప్రకాష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎంపార్టీ నాయకులు ఎం.అప్పలరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్.గోవింద్, పల్లా అప్పలస్వామి, రైతులు గింజాల వెంకటరమణ, మామిడి అప్పారావు, ఎల్.సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మాడుగుల, న్యూస్‌లీడర్: క్రీడలతోనే ప్రతీ ఒక్కరికి మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని జీఎస్ఎన్ సేవా ట్రస్టు ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు అన్నారు అన్నారు. వమ్మలి మోదకొండమ్మ తీర్థంలో పాల్గొని జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం వాలీబాల్ పోటీలలో గెలుపొందిన యువకులకు మొదటి బహుమతిగా 10,116రూపాయలను తన వంతు సహాయం అందించారు. అనంతరం మోదకొండమ్మ ఆలయ ఛైర్మన్ ఉగ్గిన వెంకటరమణ ఆధ్వర్యంలో మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఎన్ సేవా ట్రస్టు సభ్యులు కశిరెడ్డి అప్పలనాయుడు, గేదెల జగన్నాథం, జి.రాంబాబుతో పాటు జనసేనపార్టీ యువ నాయకుడు ఉగ్గిన మోదినాయుడు పాల్గొన్నారు.


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సన్యాసినాయుడు

ఉమ్మడి కుట్రే ఢిల్లీ గుమ్మం తొక్కేలా చేసింది

దేశ రాజధానిలో దీక్షలపై సీతారాం విశ్లేషణ



అనకాపల్లి, న్యూస్‌లీడర్:
విశాఖ జిల్లా అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం ఇవ్వకుండా భూసేకరణ చేసే విషయంలో దిగువ స్థాయి అధికారి మొదలు రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు అందరూ మోసపూరితంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమని జనసేన పార్టీ విశాఖ జిల్లా సభ్యులు కొణతాల సీతారాం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు బలవంతంగా వారిని అక్కడి నుంచి తరలించారు. ఈ నేపథ్యంలో తాను ఢిల్లీ వచ్చి దీక్షలు చేయడానికి ప్రేరేపించిన సందర్భాలను ఆయన ప్రకటన రూపంలో అనకాపల్లి మీడియాకు విశ్లేషించారు. ఆయా భూముల్లో సాగు రైతులకు పరిహారం చెల్లించే విషయంలో మండల తహసీల్దార్ మొదలు ముఖ్యమంత్రి వరకు దాదాపు ఒకే విధంగా వ్యవహరించడం వలన రాష్ట్ర సరిహద్దు దాటకపోతే సమస్య పరిష్కారం కాదని గుర్తించి తమ గోడును ఢిల్లీ కేంద్రంగా వినిపించామన్నారు. టి. వెంకుపాలెంలో ఉద్యానవన పరిశోధనా క్షేత్రం ఏర్పాటును జనసేన పార్టీ అభినందించిందన్నారు. అయితే ఆ భూసేకరణకు సంబంధించి ప్రభుత్వం మొదట పది లక్షల రూపాయల పరిహారం ఇస్తామని చెప్పి తర్వాత దాన్ని ఆరు లక్షల రూపాయలకు కుదించిందన్నారు. అయినా రైతులు అంగీకరించారని చెప్పారు. దీని నిమిత్తం ప్రభుత్వం సుమారు 8 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయగా దానిలో రెండు కోట్ల రూపాయలు కాజేయడానికి గాను అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు పన్నగం పన్ని 25 మంది నకిలీ లబ్ధిదారులతో ఒక జాబితా తయారు చేస్తే దాన్ని అధికారులు ఆమోదించగా దాని వల్ల నిజమైన సాగుదారులకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ విషయాన్ని రైతులు తమ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆ భూములను సందర్శించి ప్రభుత్వం, అధికారుల తీరును మీడియా ముఖంగా ఖండించి న్యాయం కోరామన్నారు. అయితే న్యాయం చేయడం పోయి రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వకుండా భూములు సేకరించడానికి చర్యలు తీసుకోవడంతో ఎమ్మెల్యే పీలా గోవిందు, అనకాపల్లి ఆర్డీవో సూర్యకళ తీరును ఖండిస్తూ గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన భూసేకరణ జరిగే ప్రదేశంలో బైఠాయించి అప్పటి నుంచి దీక్షలు చేస్తున్నామన్నారు. అలాగే రెండు పర్యాయాలు అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అందుకే స్థానికంగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి పర్యటనకు విచ్చేసినపుడు ఆయనను నేరుగా కలిసి సమస్యను వివరించామన్నారు. అయినా కనీస స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే ఒకేసారి సమస్యను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం కోసం జన్మభూమి కార్యక్రమంలో రైతులతో కలిసి నిరసన తెలిపగా పోలీసులతో అరెస్టు చేయించారని తెలిపారు. ఇలా రైతుల న్యాయం కోసం ఏ రీతిలో స్పందించినా అడుగడుగునా నిర్లక్ష్యం, అణచివేత ధోరణి కారణంగా రాష్ట్ర స్థాయిలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తగ్గుతూ వచ్చిందన్నారు. అలాగే అనకాపల్లి ఎమ్మెల్యే అక్రమాలు కూడా నిరంతరం పెరిగిపోవడం ఆయన దుర్మార్గాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే రెండు అంశాలపై పోరాటం చేయడమే కాకుండా ఫిర్యాదులు కూడా అత్యున్నత స్థాయి అధికారులకు అందించగలిగే అవకాశం ఉంది గనుక రాజధానిలో పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. విషయం కేంద్రం దృష్టికి చేరింది గనుక సత్వర పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా సీతారాం ఆ లేఖలో ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ నెల 26న అన్న క్యాంటిన్ ప్రారంభం

పార్వతీపురం, న్యూస్‌లీడర్ పార్వతీపురం పట్టణంలో ఈ నెల 26 రిపబ్లిక్ డే సందర్భంగా చంద్రన్న అన్న క్యాంటీన్ ను ప్రారంభించడానికి సంబంధిత అధికారులు ముస్తాబు చేస్తున్నారు. ఈ క్యాంటిన్ ద్వారా పట్టణంలో నిరుపేదలకు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారిని ఎంతో ఉపయుక్తంగా వుంటుందని పలువురు అంటున్నారు.



నేతాజీకి ఘన నివాళులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 122 వ జయంతిని భారతీయ జనతా పార్టీ నగర శాఖ ఘనంగా నిర్వహించింది. బీచ్‌రోడ్ కాళీమాత గుడి దగ్గర గల నేతాజీ విగ్రహానికి ఆ పార్టీ నగర అధ్యక్షులు నాగేంద్ర మాధవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు సురేంద్ర మోహన్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ , రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నరేంద్ర ప్రకాష్, నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్ విశాఖ పట్నం సౌత్ అసెంబ్లీ కన్వీనర్ రామ్ కుమార్, ప్రసాద్ , దానేష్ పాల్గొన్నారు.

పిఠాపురం కాలనీలో...

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు మద్దిలపాలెంలోని పిఠాపురం కాలనీలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టెక్నాలజిస్ట్ ఎస్ గణేష్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేతాజి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడని, ఆంగ్లేయులను పోరాటంద్వారా పారద్రోలవచ్చని నమ్మిన వ్యక్తిగా కొనియాడారు. టి నరసింహరాజు మాట్లాడుతూ గాంధీజీ చేపట్టిన అహింసామార్గమే సరిపోదని, పోరుబాటకూడా అవసరమని చాటిచెప్పిన మహనీయుడన్నారు. సిఐఎ సెంటర్ డైరెక్టర్ వై రమణ మాట్లాడుతూ మాతృదేశబానిసత్వ శృంఖలాలను ఛేదించడానికి త్యాగశీలులెందరో స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్నా రన్నారు.యుపిరాజు మాట్లాడుతూ మీరు రక్తఇవ్వండి నేను స్వేచ్ఛనిస్తా అనే నినాదం నేతాజి నెరపిన స్వాతంత్ర్య ఉద్యమంలో నినాదంగా మారిందన్నారు.

నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో...

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 120 వ జయంతి సందర్భంగా. నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్...ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. బీచ్ రోడ్ లో గల నేతాజీ విగ్రహం వద్ద జాతీయ ఓబీసీ యూత్ అధ్యక్షుడు రాజు గౌడ్ నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సేన నాయకులు మల్లికార్జునరావు, ఓబీసీ యూత్ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు అనిల్,స్వప్న,ఝూన్సీ పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

కంచరపాలెంలో...



నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి వేడుకలు కంచరపాలెం మెట్టు వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త ఎం వివి సత్యనారాయణ, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వ యకర్త కె.కె.రాజు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 36 వార్డు వైకాపా అధ్యక్షుడు కె. పి.రత్నాకర్ తో పాటు ఆళ్ళ.శివగణేష్, రాయుడు.శ్రీను,పి.మధు లత నాయుడు, కె.పి.రత్నాకర్,రామలక్ష్మి, షేఖ్.బాబ్జీ,నంభాళ్ల. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సెయింట్‌ఆన్స్‌లో జాతీయ బాలికా దినోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గ్రామ స్వరాజ్య సమితి, మహిళ ప్లాన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికాదినోత్సవం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడబ్ల్యుసి మాజీ సభ్యులు, న్యాయవాది అబ్దుల్ రకీబ్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల అక్రమ రవాణాపై అప్రమత్తంగా వుండాలని, ఇటువంటి అరాచక శక్తులను ఎదుర్కొనే ధైర్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. బాల్యవి వాహాలు నిర్మూలించాలని, బాలికలు హింసాయుత చర్యలపై మౌనంగా ఉండకూడదన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి బాలికలు వివక్షకు లోనవుతున్నారని, పోషణలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ గేస్పిల్లా, ప్రోగ్రాం ఆఫీసర్ అనసూత, సంస్థ ప్రతినిధులు డివైనాయుడు, నరేష్, నీలిమ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై సదస్సు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ వైఏపీ నిడ్స్ చేంజ్ సదస్సులో విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాకుండా అడ్డుకున్న పార్టీ లను గద్దెదించుదాం. ఓటును ఆయుధంగా చేసుకొని హోదా సాదించుకుందాం. విద్యార్థులు యుక్తకంఠంతో చెప్పారు. వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం విశాఖ పార్ల మెంట్ అధ్యక్షులు బి.కాంతరావు ఆద్వర్యంలో ఎన్.ఎ.డి. జంక్షన్‌లోని మహతి డిగ్రీకళాశాలలో వై.ఆంధ్రప్రదేశ్ నిడ్స్‌చేంజ్ పేరిట సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేల్‌ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల ఆసోషియేట్ ప్రొఫెసర్ బి. శ్రీనివాసు మాట్లాడుటూ ఎన్నకల ముందు ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మించి బి.జే.పి మోసం చేసిదన్నారు. దానిని సాధించవలసిన టి.డి.పి ప్రభు త్వం పోరాటం చేయకుండా మోసం చేసిదన్నారు. ప్రత్యేక హోదా రాకపోవడంతో యువత ఉద్యోగా లు రాక, వారి భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారిం దన్నరు. ఈ నేపద్యంలో ఉజ్వల భవిష్యత్‌కు రానున్న ఎన్నకల్లో యువత తమ ఓటు హక్కు సద్వినియెగం చేసుకొ వలాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎమ్. కళ్యాణ్ ,నాయకులు పాల్గొన్నారు

శవాల గదులు తొలగించాలి : లోక్‌సత్తా డిమాండ్



విజయనగరం,న్యూస్‌లీడర్ : జిల్లాకేంద్ర ఆసుపత్రిలో రోగుల సహాయకులకోసం 40లక్షలతో నిర్మించిన భవనంలోని రోగుల సహాయకులు ఉండకపోవటానికి ప్రధాన కారణం శవాల గదుల ప్రక్కన నూతన భవనం నిర్మించడమేనని లోక్‌సత్తా పట్టణశాఖ అధ్యక్షుడు మొల్లేటి చిన్నారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు తక్షణమే స్పందించి శవాల గదులను పడగొట్టి పరిసరాలు శుభ్రం చేసి నూతన భవనం వాడుకలోకి తేవాలని డిమాండ్ చేశారు. లోక్‌సత్తా పార్టీ నాయకులతో కలసి నూతన భవనం వద్ద నిరసన తెలియజేసారు.నూతన భవనం పరిసరాలు రాత్రివేళల్లో విద్యుత్ కాంతులు లేక భయోత్పాదం కల్గిస్తున్నాయన్నారు. రోగుల సహాయకులనుంచి అనేక సమస్యలు తెలుసుకున్నామని చెప్పారు. కేంద్ర ఆసుపత్రిలో మంచి నీటి సమస్య తీవ్రస్థాయిలో ఉందని, అధికారులు ఇప్పటి నుంచే చర్యలు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి తాత్రాజు రాజారావు, చిన్నారావు, వర్రి సురేష్, భాస్కర్, రామకృష్ణ, సత్యం, అప్పారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

డ్రైరిసోర్స్ సెంటర్ నిలిపివేయాలి



నిరసన తెలుపుతున్న 52వ వార్డు బసవతారకం సంఘం సభ్యులు

గాజువాక,న్యూస్‌లీడర్ : గాజువాక 52వ వార్డు డ్రైరిసోర్స్ సెంటర్ వ్యతిరేకంగా 22వ రోజు నిరసనలో బసవతారక రామారావు సంక్షేమ సేవాసంఘం గౌరవ అధ్యక్షులు లేళ్ళ కోటిశ్వరరావు విచ్చేసి డీఆర్సీ సాంఘీభావం సంఘ సభ్యులు తెలియజేసారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ యెట్టి పరిస్తితిలో సెంటర్ పెట్టకుండా అడ్డుకుంటం అని అవసరం అయితే జీవీఎంసీ మైన్ కమిషనర్ రాష్ట్రం ముఖ్య మంత్రి దృష్టికి తిసుకు వెళ్లి ఈ సమస్య పరిష్కరిస్తాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆధ్యక్షులు దొడ్డి రమణ, అండిబోయిన గురుమూర్తి, గంటిపిల్లి అమ్మోరు, తెకేటి పెంటయ్య, ఒనుము పెంటయ్య, జీలకర్ర రమణ, పిల్లి మహాలక్ష్మి ,అప్పలకొండ,పాల్లి కుమార్,సారిపిల్లి ప్రభ,భువవేస్వరి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ



పెయింటింగ్, వ్యాసరచన పోటీల్లో విజేతలు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో డివిజనల్ స్థాయి పెయింటింగ్, వ్యాసరచన పోటీల్లో కోట బొమ్మాళి బాలుర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ సాధించారు. పెయింటింగ్‌లో మజ్జి వైకుంఠరావుకు ద్వితీయ స్థానం, వాస్యరచనలో కె.గోపాలకృష్ణకు ద్వితియస్థానంలో ప్రతిభసాధించారని అలాగే జిల్లా స్థాయిలో జరుగు పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు గేదెల పాపారావు తెలిపారు. ప్రతిభ సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అభినందించారు.

ఓటుపై విద్యార్థులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఓటు ప్రాధాన్యత, ఓటువిలువగురించి విద్యార్థులకు సవివరంగా విజయనగరం ఆర్డీఓ సాల్మన్ రాజు తెలియజేసారు. ఓటును సక్రమ మార్గంలో వినియోగిస్తూ నవసమాజ నిర్మాణానికి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఏయూ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించిన జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు అవ్వాలని, నమోదు కాబడిన ప్రతిఒక్కరు విధిగా ఓటు హక్కువినియోగిం చుకోవాలన్నారు. జిల్లాలో ఎనిమిది నియోజక వర్గాలనుంచి ఎంపిక అయిన ప్రధమ ద్వితీయస్థానాల్లో ఉన్నవారిని జిల్లాస్థాయికి పంపడం జరుగుతుందని దానిలో ప్రధమస్థానంలో నిలిచిన వారు అమరావతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

సంకువానిపాలెంలో 'రావాలి జగన్ - కావాలి జగన్'



నవరత్న పథకాలను వివరిస్తున్న కె.కె.రాజు

ఎన్‌వీడ్స్,న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 12వ వార్డు రామకృష్ణ నగర్, సంకువాని పాలెంలో వార్డు అధ్యక్షుడు ముత్యం సూర్యారావు ఆధ్వర్యంలో 103,104,105, పోలింగ్ బూత్‌లలో రావాలి జగన్ - కావాలి జగన్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు హాజరయ్యి కార్యక్రమాన్ని ప్రాంరభించారు .ముందుగా వార్డులో పలు ప్రాంతాల్లో పర్యటించి పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్న పథకాలపై అవగాహన కల్పించారు .జి.ఉగాది, షేఖ్, భాభ్ జాన్, నవాబ్, కనకరాజు, సింహాచలం, రాంబాబు, సురేష్, కిరణ్ రాజు, తుళ్ళి చంద్రశేఖర్,ఆళ్ళ.శివ గణేష్,రాయుడు శ్రీను, పి.మధు లత నాయుడు,బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, పైడి.రమణ, దుప్పలపూడి.శ్రీనివాస్,క ట్టుమూరి.సతీష్, కె.పి.రత్నాకర్, పి.సునీత,సాడి.పద్మారెడ్డి, నంభాళ్ల.ఈశ్వర రావు,వై. సిద్దార్థ రాజు,బి. గంగా మహేష్,షేఖ్.బాబ్జీ, రామలక్ష్మి,కె.చిన్నా,బి. గోవింద్,ఎల్. గణపతి,యస్.ఎ.స్వామి, బి.ఈశ్వర రెడ్డి, జి.కృప,వి.శివ, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదినోత్సవం



శ్రీకాకుళం,న్యూస్‌లీడర్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి విభాగం సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విలేకరులతో పంచాయతీ రాజ్ శాఖ,ఐటీ శాఖల్లో ఆయన సాధించిన విజయాలకు పంచాయితీ శాఖలో 7కేంద్ర స్థాయి అవార్డులు వచ్చాయని తెలిపారు.ఈరోజు గ్రామాలు అభివృద్ధికి 20వేల కిలోమీటర్ల పైగా రహదారులు వెయ్యడం, పంచాయితి భవనాల నిర్మాణం, ఎల్ఈడీ బల్బులు, ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీరు, ఐటీ శాఖామంత్రిగా రాష్టానికి ఐటీ పరిశ్రమలు రప్పించడంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం చెబుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ నవ్యాంధ్ర నిర్మాణంలో తనదైన ముద్ర వేస్తున్నారని, పార్టీలో కూడా ఎన్నో విభిన్న కార్యక్రమాలు ద్వారా కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల బాసటగా ఉంటాం

వైసీపీ నేత కె.కె.రాజు



సమావేశంలో మాట్లాడుతున్న కె.కె.రాజు

ఎన్‌వీడ్స్,న్యూస్‌లీడర్ అగ్రిగోల్డ్ బాధితులకు బాసటగా వైఎస్సార్సిపి పార్టీ ఎప్పుడు బాసటగా ముందు నిలుస్తుం దని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త కె కె రాజు పేర్కొన్నారు .ఈ మేరకు అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ సమావేశం సీతమ్మదార లో గల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యా ల యంలో జరిగింది. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లా డుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చెయ్యటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మీ అందరికీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణం రాజు, అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ విశాఖ ఉత్తర నియోజకవర్గం అధ్యక్షులు పామోటి బాబ్జీ, కిరణ్ రాజు, బొడ్డేటి అనురాధ, ఆళ్ళ శివ గణేష్, రాయుడు శ్రీను, రేయి.వెంకటరమణ, బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, బి.రాధ,యస్.పద్మా రెడ్డి,పి.వాసు, దుప్పలపూ డి.శ్రీ నివాస్,పైడి.ర మణ,బొడ్డేటి. నాగు,కె.పి.రత్నాకర్,షేఖ్. జుబేర్,పైడి.ప్రతాప్,ఎన్.రవి కుమార్,జి.వి.రమణా రెడ్డి,షేఖ్.బాబ్జీ,జి.ఉగాది, జి.జ్యోతి, కె.చిన్నా,బి.గోవింద్ యస్.రాంబాబు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై విజిలెన్స్ అధికారుల తనిఖీలు

న్యూస్ లీడర్ పార్వతీపురం :పార్వతీపురం డివిజన్ పరిధిలో ఉన్న పార్వతీపురం, కొమరాడ, గరుగుబిల్లి, సీతానగరం తదితర మండలాల్లో ఉన్న పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్ధారించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు తూనికల కొలతల శాఖ అధికారులతో కలిసి బుధవారం విజిలెన్స్ డిఎస్పి ఎం. భార్గవి నాయుడు ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలు సమయపాలన.నిల్వలు తదితర అంశాలను గూర్చి పరిశీలించారు. ముఖ్యంగా దాన్యం విక్రయాల విషయంలో రైతులు దళారుల బారిన పడకుండా ఉండేందుకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు, అలాగే కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెలుసుకోకపోవడం, అలాగే కొన్ని కేంద్రాలు మూతబడి ఉండటం వారు గుర్తించినట్లు జరిగింది, ఈ తనిఖీల్లో డిఎస్పి తో పాటు పలువురు విజిలెన్స్, రెవెన్యూ తూనికల కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాగమయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రేమసమాజం ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన మాధవా...మాధవా.. నన్ను లాలించవా.. సంగీత విభావరి ఆహూతులను సంగీత సాగరంలో ఓలలాడించింది. ఈ కార్యక్రమానికి విశిష్ఠఅతిధులుగా సంస్థ గౌరవాధ్యక్షుడు పి రాజేంద్రప్రసాద్, సలహాదారు కొసనా, ఎండిఖాన్, సన్‌మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి ఎం మాధవరావు మాట్లాడుతూ గాయనీ గాయకులు అపురూపమైన పాత కొత్త చిత్రాల్లోని గీతాలను హృద్యంగా ఆలపించి శభాష్ అనిపించుకున్నారు. మాధవ..మాధవ.. నన్ను లాలించవా గీతాన్ని కందర్ప రాధ, ఎం మాధవరావు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కళాసంస్థల ప్రతినిధులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

పాఠశాల మెనూలో అక్రమాలు



కురుపాం : న్యూస్ లీడర్ కురుపాం మండలంలోని టిక్కబాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో. మొత్తం 470 మందికి గాను కేవలం 30 మంది విద్యార్థులు హాజరు కనిపించింది. అయితే 90 మంది హాజరు అయినట్టు కుక్ సమాధానం యియ్యడం అనుమానాలకు కారణమవుతోంది. హాజరు ఎక్కువగా నమోదు చేసి మెనూ అక్రమాలకు పాల్పడం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తుంది. తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అక్రమాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఈనెల 26 నుంచి హస్తకళ ప్రదర్శన




సమావేశంలో పాల్గొన్న అంతర్వేది, ఉమాదేవి, ఆశోక్‌కుమారి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : చేతి వృత్తులను ప్రోత్సహించడానికి ఈనెల 26వ తేదీ నుంచి రెండు రోజుల పాటు హస్తకళా ప్రదర్శన నిర్వసిస్తున్నట్లు మల్లె మడుగుల లలితాంబ బంగారయ్య ట్రస్టు అధ్యక్షురాలు పి.అంతర్వేది విలేకరులకు తెలిపారు. బీచ్‌రోడ్‌లోని సంస్థ కార్యాలయంలో ఆమె వివరాలను వెల్లడించారు. ఈ ప్రదర్శనలో పలు మహిళా సంఘాలు, దివ్యాంగులు తయారు చేసిన పలు చేతి వృత్తులకు సంబంధించిన వస్తువులను ప్రదర్శిస్తారు. ఈ ప్రరద్శనలో ఎం ఎల్‌బీట్రస్టు, సంపూర్ణ సేవా సంఘం, బాబాపూ సేవా సంఘం, లెబెన్ సెల్ఫే, పెరేంట్స్ అసోసియేషన్, దయాల్ బాగ్, ఓంకార్ పాఠశాల, గాయత్రీ విద్యాపరిషత్ వంటి సంస్థలు పాల్గొంటున్నాయి. ప్రదర్శనలో చీరలు, బ్యాగ్‌లు, గృహ ఉపకరణాలు, గాజులు, బొమ్మలు, గ్రీటింగ్ కార్డులు, కాగితపు కవరులు, తినుబండారాలు, ఊరగాయలతో పాటు పలు వస్తువులను ప్రదర్శించనున్నట్లు ఆమె తెలిపారు. నగర వాసులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్రదర్శనను ఉచితంగా తిలకించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్టు కార్యదర్శి డి.ఉమాదేవి, కె.ఆశోక్‌కుమారి, కె.మధురవాణి ఇతర సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గజరాజుల గుంపు తరలించే దారేదీ?

భయాందోళనలో గిరిజన గ్రామస్థులు

గజగజ లాడిస్తున్న ఏనుగులు



పార్వతీపురం, న్యూస్‌లీడర్ : గత ఆరు నెలలుగా పార్వతీపురం డివిజనులోని గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో సంచరిస్తున్న ఏనుగులను శాశ్వతంగా సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు సన్నాహాలు ప్రారంభమవుతున్నాయి. ఇప్పటివరకు ఏనుగుల తరలింపు రెండు రాష్ట్రాల మధ్య సమస్యగా మారిన నేపథ్యంలో ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలకు చెందిన అటవీశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో చర్చలకు తెర లేచింది. బుధవారం విజయనగరంలో కొరాపుట్, విశాఖపట్నం సీసీఎఫ్‌ల ఆధ్వర్యంలో చర్చలు ప్రారంభం కానున్నాయి. ఈ చర్చల్లో ఏనుగులు తరలింపునకు అనుసరించాల్సిన విధానాలు, మార్గాలు, సాధ్యాసాధ్యాలను చర్చించనున్నారు.ఏనుగులు వాస్తవానికి ఒడిశా రాష్ట్రం నుంచే మనవైపు వచ్చాయి. అందుకే తిరిగి వాటికి అత్యంత సురక్షితమైన ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో కోట్‌గడ్ ప్రాంతానికి వీటిని తరలించినప్పటికీ తిరిగి ఒడిశా నుంచి తిరిగి వచ్చేశాయి. రెండు రాష్ట్రాల యంత్రాంగం మధ్య అవగాహన ఉంటే అక్కడే ఉండేవని భావిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లా అటవీ యంత్రాంగం ఏనుగులను తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలితాన్ని ఇవ్వలేకపోయాయనే చెప్పాలి. ఇప్పుడు వాటికి పునరుత్పత్తి సమయం కావడం వల్ల కొంత వరకు క్రూరంగా వ్యవహరిస్తున్నాయి. ఈనేపథ్యంలో వాటిని అడవిలోకి సాగనంపకుంటే ప్రాణహాని జరిగే వీలుంది. ఇప్పటికే ఒకరిని పొట్టన పెట్టుకుంది. మరొకరు గాయపడ్డారు. ఈనేపథ్యంలో రెండు రాష్ట్రాల అధికారులు సంయుక్త కార్యాచరణకు సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. ఈనేపథ్యంలో ఈచర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.ఒడిశాకు తరలించేందుకు యంత్రాంగం ముందు నాలుగు మార్గాలు ఉన్నాయి. దీనిపై డివిజనల్ అటవీశాఖ అధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ ఏనుగులు జిల్లాలోకి ప్రవేశించేందుకు ఎంచుకున్న మార్గం శ్రీకాకుళం ప్రాంతం. అక్కడికి మందస అటవీ ప్రాంతం మీదుగా ఒడిశా నుంచి వచ్చాయి. అందువల్ల అవి వచ్చిన దారినే తరలించడం ఒక మార్గం. గుమ్మలక్ష్మీపురం గుణుపూర్ ఒడిశా ప్రాంతం కూడా గతంలో ఏనుగులు సంచరించే ప్రాంతమే ఇటువైపు కూడా తరలించొచ్చు.


కూనేరు – రాయగడ మార్గంలో ఉన్న అటవీప్రాంతం అనువైనదే. ఇదోమార్గంగా పరిశీలించవచ్చు. ఇవి కాకుండా ఒడిశా లోని ఏనుగులు సంచరించేందుకు అనువైన ప్రాంతంగా చెప్పుకోదగ్గ జయకోట రిజర్వు అటవీప్రాంతానికి చేర్చవచ్చు. వీటిలో ఏమార్గంలో తరలిస్తే.. ఒడిశా ప్రజలకు కూడా ఇబ్బంది లేకుండా ఉంటుందనేది రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి ఒక మార్గాన్ని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది.ఈ నిర్ణయాన్ని తక్షణమే అమలుచేసి ఇరు రాష్ట్రాల సిబ్బంది సంయుక్తంగా అడుగులు ముందుకు వేస్తే అందరికీ మేలు జరుగుతుంది. ఆంధ్ర సరిహద్దుకు 140 కిలోమీటర్లు దూరంలో ఉన్న కోట్‌గడ్ అభయారణ్య ప్రాంతానికి తరలించేందుకు సహకరిస్తే చాలు.. ఒడిశాలో కూడా మన రాష్ట్ర ట్రకర్లు ఆబాధ్యతను నిర్వర్తించేలా అధికారులు సిద్ధమయ్యే అవకాశం ఉంది. ఈచర్చల్లో ఏం నిర్ణయిస్తారో.? ఎలా ఒప్పిస్తారో వేచి చూడాలి.చర్చలతో పరిష్కరిస్తాం: రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు చర్చించిన తర్వాత అందరికీ ఆమోదయోగ్యమైన దారిలో ఏనుగులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తాం. ఇప్పటివరకు తీసుకుంటున్న చర్యలకు సహకారం అందలేదు. అధికారులు సహకారం అందిస్తే చాలు. ఏనుగులను సురక్షితంగా చేర్చేస్తాం. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ప్రక్రియను కొనసాగిస్తాం.



ఎమ్మెల్సీ ఎన్నికల సందడి

మొత్తం 9 స్థానాలకు 10న ప్రకటన? - తెదేపాలో ఆశావహుల జోరు
అధినేత చంద్రబాబు కసరత్తు - యనమలకు మళ్లీ అవకాశం

విజయవాడ: రాష్ట్ర శాసనమండలిలో ఖాళీ అవుతున్న 9 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిం చేందుకు రంగం సిద్ధమవడంతో... టిక్కెట్లు ఆశిస్తున్న ఆశావహుల్లో సందడి మొదలైంది. వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు ఫిబ్రవరి 10న ఎన్నికల సంఘం నుంచి ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు. శాసనసభ్యుల కోటాలోని 5 స్థానాల్లో పదవీ విరమణ చేస్తున్న వారిలో మంత్రులు యనమల రామకృష్ణుడు, పి.నారాయణ, ఎమ్మెల్సీలు ఆదిరెడ్డి అప్పారావు, పి.శమంతకమణి, అంగూరి లక్ష్మీ శివకుమారి ఉన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ప్రాతనిధ్యం వహిస్తున్న గాదె శ్రీనివాసులునాయుడు, తూర్పు-పశ్చిమగోదావరి, గుంటూరు-కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి ప్రాతనిధ్యం వహిస్తున్న కలిదిండి రవికిరణ్ వర్మ, బొడ్డు నాగేశ్వరరావుల సభ్యత్వం కూడా ముగియనుంది.



ఆ 5లో తెదేపాకి 4: శాసనసభలో ప్రస్తుతం ఉన్న సంఖ్యా బలాన్ని బట్టి చూస్తే... ఎమ్మెల్యేల కోటాలో ఖాళీ అవుతున్న 5 ఎమ్మెల్సీ స్థానాల్లో 4 తెదేపాకి, ఒకటి వైకాపాకి వస్తాయి. 4 స్థానాల్లో ఒకటి మళ్లీ యనమల రామకృష్ణుడికే కేటాయించడం దాదాపు ఖాయం. మంత్రి నారాయణ ఈసారి నెల్లూరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావిస్తున్నారు. వంగవీటి రాధాకృష్ణ తెదేపాలో చేరితే.... ఆయనకు విజయవాడ సెంట్రల్ టిక్కెట్ ఇవ్వలేని పక్షంలో, ఎమ్మెల్సీగా పంపించే అవకాశం ఉంది. ఏపీ ఎన్జీవోల సంఘం మాజీ అధ్యక్షుడు అశోక్‌బాబు, త్వరలో తెదేపాలో చేరనున్న ఘట్టమనేని ఆదిశేషగిరిరావు పదవులను ఆశిస్తున్నారు.

ప్రియాంక ఎంట్రీతో.. రాహుల్..డల్



ఇప్పుడుకాదు.. ప్రియాంకగాంధీకి పార్టీ బాధ్యతలు ఇవ్వాలనే డిమాండ్ కాంగ్రెస్ పార్టీలో దశాబ్దకాలం పై నుంచినే ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో.. అప్పుడెప్పుడో బిహార్ ఎన్నికల్లో పార్టీ బాధ్యతలు తీసుకుని రాహుల్ చిత్తు అయినప్పుడే ప్రియాంక రావాలనే డిమాండ్ గట్టిగా వినిపించింది. ఇక రాహుల్ కు శిక్షణను ఇవ్వడానికి అప్పట్లో సోనియాగాంధీ పెద్ద పెద్ద ప్రముఖులను రంగంలోకి దించింది.

ఇప్పుడు లోకేష్ బాబుకు చంద్రబాబు శిక్షణ ఇప్పటించిన ట్టుగా.. బుద్ధప్రసాద్ వంటి వాళ్లతో లోకేష్ కు తెలుగులో ట్రైనింగ్ ఇప్పించినట్టుగా, అప్పట్లో జాతీయస్థాయి మేధావులతో సోనియా గాంధీ రాహుల్ కు ట్రైనింగ్ ఇప్పించింది. అయితే వారు కూడా రాహుల్ విషయంలో పెదవి విరిచి వెళ్లిపోయారు.ట్రైనింగ్ ఇచ్చినా వేస్ట్ అని వారు అప్పట్లోనే తేల్చినట్టుగా తెలుస్తోంది. అయితే ఇటలీ నుంచి వచ్చినా.. సంప్రదాయ భారత కు టుంబం వలె.. కూతురు కన్నా కొడుకునే అసలైన వారసుడిగా భావించినట్టుగా సోనియాగాంధీ ప్రియాంకను పక్కన పెడుతూ వచ్చింది. అందు లోనూ ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా అప్పటికే పీకల్లోతు స్కామ్ లలో మునిగిపోయాడు. అలాం టి పరిస్థితుల్లో ప్రియాంక పొలిటికల్ ఎంట్రీకి వాద్రా ఒక అడ్డంకి అయ్యాడు. ఇక చివరికి అయితే కూతురుని బరిలోకి దించక తప్పడంలేదు సోనియాగాంధీకి. రేపటి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వ డానికి రెడీ అంటున్న పార్టీలు కూడా రాహుల్ ప్రధానిగా అంటే.. నో అని అంటున్నాయి. ఒక్క డీఎంకే వాళ్లు తప్ప ఇంతవరకూ ఎవరూ దీనికి ఒప్పుకోలేదు. ఇలాంటి నేపథ్యంలో.. రాహుల్ గాంధీ మీద నమ్మకాలు సన్నగిల్లిపోవడంతో.. ప్రియాంకను బరిలోకి దించక తప్పలేదు.ఇప్పుడు ప్రియాంక కొంతవరకూ కాంగ్రెస్ పార్టీకి ప్లస్ పాయింటే కాగలదు. రాహుల్ లా మైనస్ పాయింట్ అయితే కాదనే చెప్పాలి. మరి ఇంతకీ ఇప్పుడు రాహుల్ పరిస్థితి ఏమిటి? అనేది శేష ప్రశ్న. ప్రియాంకను ప్రధాని అభ్యర్థిగా ప్రకటిం చేందుకు కూడా కాంగ్రెస్ వెనుకాడదు అనేమాట వినిపిస్తోంది.

అయితే ప్రియాంక తను ప్రధాని కావడం కన్నా.. పార్టీని అధికారంలోకి తీసుకురా వడం, వీలైతే అన్నని ప్రధానిని చేయడానికే ప్రాధాన్యతను ఇవ్వవచ్చు అనేది కూడా స్పష్టం అవుతున్న విషయమే. ఏదేమైనా ప్రియాంక ఎంట్రీతో రాహుల్ గాంధీ చిన్నబోతాడు అనేది వాస్తవం.పెద్ద గీత పక్కన చిన్నగీతలా తయారవు తుంది రాహుల్ పరిస్థితి. ఇప్పటికే అంతం తమాత్రంగా ఉన్న రాహుల్ పొలిటికల్ గ్రాఫ్ ను ప్రియాంక దగ్గరుండి పెంచుతుందా?


బాబు చెప్తే.. అంతేగా రాహుల్



వీలైనంతగా ఓట్లు చీల్చడం.. ఇదీ కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు నాయుడు ఇచ్చిన బాధ్యతగా తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలుగుదేశం అధికారిక మీడియానే చెప్పింది కూడా. కొన్నాళ్ల కిందట రాహుల్ ను చంద్రబాబు కలిసినప్పుడు.. ఏపీలో కాంగ్రెస్- టీడీపీల పొత్తు ఉండాలా, వద్దా.. అనే అంశంపై చర్చ జరిగిందని.. ఆ విషయాన్ని రాహుల్ పూర్తిగా చంద్రబాబు ఇష్టానికి వదిలేసినట్టుగా తెలుగుదేశం అనుకూల మీడియా చెప్పింది.ఏపీలో కాంగ్రెస్-టీడీపీలు కలిసి పోటీచేస్తే చంద్రబాబుకుక మేలు జరుగుతుందనుకుంటే అలా వెళ్లడం, లేదా విడివిడిగా పోటీచే యడం వల్ల బాబుకు మేలు జరుగుతుందనుకుంటే.. అలా చేయడం... ఇదీ రాహుల్ ఇచ్చిన ఆఫర్ అని తెలుగుదేశం అధికారిక పత్రికలే సెల విచ్చాయి.తెలంగాణలో కాంగ్రెస్- టీడీపీల పొత్తు చిత్తు అయ్యింది. జనాలు దాన్ని తిరస్కరించారు. అలా ట్రయల్ రన్ లో కాంగ్రెస్ పార్టీ చిత్తు అయ్యింది. ఈ నేపథ్యంలో ఏపీలో పొత్తులేకుండా కాంగ్రెస్ పార్టీని ఓట్లు చీల్చేందుకు చంద్రబాబు నాయుడు వాడుకుంటున్నాడు అనేది బహిరంగ రహస్యం.తెలుగుదేశం అనుకూల పత్రికలే చెప్పిన విషయం ఇది. ఇలాంటి నేపథ్యంలో సోలోగా పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ఖర్చు అంతా చంద్రబాబు నాయుడే పెట్టుకుంటాడనే హామీ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. నియోజకవర్గానికి ఐదారు కోట్ల రూపాయల వరకూ కాంగ్రెస్ పార్టీ తరఫున ఖర్చు పెట్టడానికి చంద్రబాబు నాయుడు సూత్రప్రాయంగా అంగీకరించినట్టుగా కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తాము పొత్తు ఉండాలని గట్టిగా చెప్పామని.. అయితే చంద్రబాబు అందుకు ఒప్పుకోలేదని..

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసే వాళ్లకు ఆర్థిక అండదండలు ఇచ్చేందుకు మాత్రం చంద్రబాబు నాయుడు ఒప్పుకున్నాడని కాంగ్రెస్ వర్గాలు చెప్పాయి. చచ్చినోడి పెళ్లికి వచ్చిందే కట్నం అనుకున్నట్టుగా.. తాము అందుకు సమ్మతించాల్సి వచ్చిందని సమాచారం ఇచ్చాయి.కాంగ్రెస్ పార్టీకి పడే ఓట్లు సంప్రదాయబద్ధంగా తెలుగుదేశం పార్టీ వ్యతిరేక వర్గాలవే. కాంగ్రెస్ బలంగా నిలబడకపోతే ఆ ఓట్లు సూటిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే వెళ్లిపోతాయి. అందుకే.. కాంగ్రెస్ ను బరిలోనిలపడం, అది కూడా ఖర్చు పెట్టించడం ద్వారా ఓట్ల చీలిక తీసుకురావాలనేది చంద్రబాబు నాయుడి వ్యూహం అని కాంగ్రెస్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.అధిష్టానం కూడా ఆ మేరకు తమను ఆదేశించిందని... తమ లక్ష్యం జగన్ ను దెబ్బతీయడమే కాబట్టి.. చంద్రబాబు నాయుడు ప్లాన్ ను అనుసరించడమే మార్గమని ఆయన అన్నారు.

ఇద్దరు పిల్లలు దాటితే అన్నీ కట్..



న్యూఢిల్లీ : ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్ల లు కలిగిన వారి ఓటింగ్ హక్కును వెనక్కితీసు కోవాలని ఆధ్యాత్మిక గురువు బాబా రాందేవ్ కోరారు. వారిని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించాలని సూచించారు. ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉన్నవారిని ప్రభుత్వ పాఠశాలు, ఆస్పత్రుల్లో ప్రవేశం కల్పించ రాదని, వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వరాదని రాందేవ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ చర్యలు చేపడితే జనాభా నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. అలీఘర్ లో దుస్తుల షోరూం పతంజలి పరిధాన్‌ను ప్రారంభిం చిన అనంతరం ఆయన మాట్లాడుతూ హిందువులైనా, ముస్లింలైనా జనాభా నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగాలన్నారు. బాబా రాందేవ్ గతంలోనూ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇద్దరి కంటే ఎక్కువ పిల్ల ల్ని కన్న వివాహితుల ఓటు హక్కు రద్దు చేయాలని, తనలాంటి బ్రహ్మచారులకు ప్రత్యేక హోదా ఇచ్చి గుర్తింపు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.

ఇదేనా ఎన్నికల షెడ్యూల్



ఎన్నికల గంట మోగింది. ఇప్పటివరకూ పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి.. ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. షెడ్యూల్ లో భాగంగా ఈ జూన్ నాటికి కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాల్సి ఉంది. దేశ వ్యాప్తంగా ఉన్న 543 లోక్ సభ స్థానాలకు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది.సార్వత్రిక ఎన్నికలతో పాటు.. నాలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ను ఫిబ్రవరి మూడో వారంలో విడుదల చేస్తారన్న మాట బలంగా వినిపిస్తోంది. తాజాగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖతోనూ ఎన్నికల సన్నద్ధతకు సంబంధించిన లాంఛనాల్ని పూర్తి చేసిన ఈసీ.. ఫిబ్రవరి మూడో వారంలో షెడ్యూల్ విడుదల చేసేందుకు సమాయుత్తం అవుతోంది. అదే జరిగితే.. ఎన్నికల కోడ్ షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి వచ్చినట్లే.సార్వత్రిక ఎన్నికల నిర్వహణ భారీగా ఉంటుంది. ఐదు దశల్లో దేశ వ్యాప్తంగా ఎన్నికల తతంగాన్ని పూర్తి చేయాలని భావిస్తోంది. గతంలో మాదిరి సుదీర్ఘకాలం ఎన్నికల షెడ్యూల్ నడవకుండా కేవలం నెల వ్యవధిలోనే మొత్తం ప్రక్రియ పూర్తి అయ్యేలా ఏర్పాట్లు చేస్తోంది. ఒకవేళ వీలుకాని పక్షంలో 55 రోజుల్లో మొత్తం ప్రక్రియ పూర్తి అయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం.లోక్ సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్.. అరుణాచల్ ప్రదేశ్.. సిక్కిం.. ఒడిశా రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల్ని నిర్వహించనున్నారు. ఎంత పెద్ద రాష్ట్రమైనా కనిష్ఠంగా రెండు.. గరిష్ఠంగా మూడు దశల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఈసీ భావిస్తోంది. గత ఎన్నికల సమయంలో ఉత్తరప్రదేశ్.. బీహార్ లలో ఐదు నుంచి ఏడు దశల్లో ఎన్నికల్ని నిర్వహించారు. ఈసారి అలా కాకుండా వీలై నంత తక్కువ దశల్లో ఎన్నికల్ని నిర్వహించాలని భావిస్తున్నారు.

విశ్వసనీయ సమాచారం ప్రకా రం ఏప్రిల్ రెండో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏప్రి ల్ రెండో వారంలో పోలింగ్ జరిగే వీలుంది. దక్షినాదిన ఉన్న ఐదు రాష్ట్రాల్లోనూ ఎన్నికల్ని ఒకే దశలో పూర్తి చేయనున్నారు. రెండో దశలో తెలంగాణ.. తమిళనాడు - మూడో దశలో ఏపీ తో పాటు కర్ణాటక.. కేరళ రాష్ట్రాల్లో ఎన్నికల్ని పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సోమిరెడ్డి బావ జంప్

నెల్లూరు: నెల్లూరు జిల్లా రాజకీయాలకు సంబంధించి ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఏపీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి స్వయాన బావ అయిన కేతిరెడ్డి రామకోటారెడ్డి తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తన అనుచరులతో కలిసి జగన్ సమక్షంలో పార్టీ లో చేరారు.హైదరాబాద్ లోని జగన్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో కేతిరెడ్డి రామకోటారెడ్డి పార్టీలో చేరిన వైనం నెల్లూరు రాజకీయాల్ని ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు. తాను.. తన అనుచరులు జగన్ పార్టీలోకి చేరాలని భావిస్తున్నామని.. ఇందుకు జగన్ సమక్షంలో పార్టీ కండువా వేసుకోవాలన్న అభిప్రాయానికి తగ్గట్లే..రామకోటా రెడ్డి తన అనుచరులతో కలిసి పార్టీలో చేశారు.దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ.. కావలి రాజకీయాల్లో క్రియాశీల పాత్రను పోషిస్తున్నారు. కావలి పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా.. సాగునీటి సంఘం ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న ఆయన తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరటం పెద్ద దెబ్బగా పలువురు అభిప్రాయపడుతున్నారు.



యువ పార్లమెంట్ నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ ఆదేశం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో విద్యార్థినీ విద్యార్థులకు పార్లమెంట్‌పై అవగాహన కల్పించడానికి ఒకరోజు యువ పార్లమెంట్ నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్టు జాయింట్ కలెక్టర్-2 ఎ.సిరి అన్నారు. దీనిలో ప్రధానాంశాలుగా చట్టసభల అధికారాలు, మహిళా రిజర్వేషన్లు, జాతీయ సమైక్యత, ఎన్నికలు, అవినీతి సంస్కరణలు, ప్రెసిడెంట్ విధులు తదితర అంశాలపై చర్చించాలన్నారు. దీనిలో భాగంగా నర్సీపట్నం డివిజన్‌లో యూత్‌పార్లమెంట్‌ను ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో 25తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించడానికి ఏర్పాటుచేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరావు, యువజన సర్వీసులశాఖ మేనేజర్ ఆర్ రాజేంద్రన్ చెప్పారు.

18నుంచి 35 సంవత్సరాల వయస్సున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ మాక్ పార్లమెంట్‌లో పాల్గొనాలని కోరారు. దీనిలో పాల్గొనే విద్యార్థులు రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ జెరాక్స్‌లు, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం (10వతరగతి) జెరాక్స్ కాపీతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సీపట్నంలో అందచేయాలన్నారు.

ఆధునిక హంగులతో న్యూవ్యాగన్ ఆర్

భారత రహదారులపై పరుగులు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : దశాబ్ద కాలం నుంచి భారతదేశంలో టాప్ 5లో అత్యుత్తమ విక్రయాలు జరుగుతున్న కార్లలో వ్యాగన్ ఆర్ ఒకటి. మారుతి సుజికి ఇండియా 3వ విడతలో వ్యాగన్ ఆర్ విడుదల చేసింది. ఆకర్షణీయమైన డిజైన్, మెరుగు పరిచిన స్థలం, సౌకర్యంతో ఇన్ఫోటెయిన్‌మెంట్, అద్భుత ఇంధన సామర్థ్యాన్ని అందించే ఆధునిక కె-సిరీస్ ఇంజిన్, డ్రైవింగ్ సౌఖ్యం తదితర అంశాలతో బిగ్ న్యూ వ్యాగన్‌ఆర్ వినియోగదారుల మనస్సును దోచుకోనుంది. అత్యాధునిక హంగులతో విడుదలవుతున్న ఈ కారు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. బిగ్ న్యూ వ్యాగన్ ఆర్‌ను 5వ తరపు హియర్ టెక్ట్ ప్లాట్‌ఫాంపై ఇంజినీరింగ్ చేసి తయారుచేసింది. కారులో ప్రయాణించే వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రూపకల్పన చేయబడింది. 1.0లీ ఇంజన్ ఇప్పటికే చక్కని ఫలితాలను అందుకుందని దాని స్ఫూర్తితో 1.2లీ ఇంజన్‌తో న్యూవ్యాగన్‌ఆర్ శక్తివంతంగా పనిచేస్తుంది. 1.2లీ ఇంజిన్ సామర్థ్యం కల ఈ న్యూవ్యాగన్‌ఆర్ 21.5 కి.మీ, 1.0లీ. ఇంజన్ 22.5 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఇతర మోడల్ కార్లతో పోలిస్తే ఇది 10శాతం ఎక్కువ. ఈ సందర్భంగా సుజుకి ఇండియా ఎండీ-సీఈఓ కెనిచి అయుకావా మాట్లాడుతూ ఇప్పటికే విజయవంతమైన ముందు తరపు మోడళ్లతో, గత కొన్ని సంవత్సరాల్లో వ్యాగన్‌ఆర్ 2.2 విలియన్ కుటుంబాలకు చేరువయ్యిందన్నారు. న్యూవ్యాగన్‌ఆర్ నూతన ధృడమైన డిజైన్, చురుకైన రూపం, విశాలమైన ఇంటీరియర్స్, స్మార్ట్‌ప్లే స్టూడియో, ఆటోగేర్ షిఫ్ట్ (ఎజిఎస్) సాంకేతికతో రూపొందించ బడిందన్నారు. దీనికోసం 670 కోట్లు పెట్టుబడులు పెట్టినట్టు వెల్లడించారు.

సీఆర్‌జెడ్ కొత్త నిబంధనలతో పర్యావరణానికి హాని

మత్స్యకారులకన్నా కార్పోరేట్లకే లాభమెక్కువ

ఆందోళన చెందుతున్న పర్యావరణ వేత్తలు


విశాఖపట్నం న్యూస్‌లీడర్ : ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీరప్రాంత నియం త్రణ మండలి నియమ నిబంధనలు కొన్ని సవరణలతో కొత్తగా రూపొందించింది. గతంలో 2011లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ఈ తీర ప్రాంత నియంత్రణ మండలి నియమాలను సవరించవలసి ఉంటుందని భావించిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. అయితే వీటికి సంబంధించిన అధికార ప్రకటన గెజిట్ రూపంలో వెలువడనప్పటికీ సవరించిన కొత్త నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకేసారి అమలుకానున్నాయి. ఈ కొత్త నిబంధలపై దేశవ్యాప్తంగా మత్స్యకారులు తమ అభ్యంతరాలను సీఆర్‌జెడ్‌కి బహిరంగ ప్రజావాణిలో తెలియజేసి నెలలు గడుస్తున్నాయి. ఇందులో భాగంగా విశాఖలో కూడా ఈ తరహా ప్రజావాణిని నిర్వహిం చారు. పర్యావరణ, అటవీ వాతావరణ మంత్రిత్వ శాఖ సాంప్రదాయక మత్స్యకారులను కలిసి నూతన నిబంధనలపై వారి అభిప్రాయాలను సేకరించారు. ఇదిలా ఉండగా సీఆర్‌జెడ్ నిబంధనలు మత్స్యకారులకంటే తీర ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారికే అనుకూలంగా ఉన్నాయని అభ్యంతరాలు వెలిబుచ్చాయి. దేశంలోని మత్స్యకారులందరు సీఆర్‌జెడ్ కొత్త నిబంధనలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బడా పారిశ్రామిక వేత్తలు తీరప్రాంతాలలైకన్నేసి వాటిని ఆక్రమించుకోవడటానికి ఈ నిబంధనలు ఉపయోగించుకుంటున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఆర్టికల్ 40 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తీర ప్రాంతాలను పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ వన్య ప్రాణులను కూడా సంరక్షించాలని స్పష్టంగా పేర్కొంటున్నప్పటికి అందుకు విరుద్ధంగా తీరప్రాంతాన్ని ధ్వంసంచేసే దిశగా పనిచేస్తోందని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.2009లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మత్స్యకారుల జీవహక్కు బిల్లు కి విలువలేకుండా పోతోందంటున్నారు. అంతే కాకుండా మాజీ కేంద్ర ఇంధన శక్తి శాఖ కార్యదర్శి ఫోరం ఫర్ బెటర్ విశాఖ కన్వీనర్ ఈఎఎస్ శర్మ, సీఆర్‌జెడ్ కొత్త నిబంధనలతో తీర ప్రాంతాల్లో పర్యావరణానికి తీవ్ర విఘాతం కల్గుతుందని, వాతావరణ సమతుల్యం దెబ్బ తింటుందని ఈ కొత్త నిబంధనలు మత్స్యకారుల కంటే కార్పొరేట్ వ్యాపారులకే లబ్ధి చేకూరుస్తాయని ఆరోపించారు. పర్యావరణ ప్రేమికుడు సికె మిశ్రా ఈ విషయంపై సంబంధిత అధికారులకు లేఖ రాశారు.

ఓటు హక్కుపై చైతన్య సమాచారం

25న ఓటరు దినోత్సవం

భారత దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి 18సంవత్సరాల వయస్సు పూర్తయితే ప్రజా స్వామ్య పరిపాలనా విధానంలో సభ్యుడు అవుతాడు. ఓటు హక్కు వినియోగించుకనే అర్హత పొందుతాడు. పౌరసత్వ బాధ్యతల్లో కీలక అంశం ఓటు హక్కు వినియోగం. ప్రజా స్వామ్య వ్యవస్థ పటిష్ఠతకు ఇదే మూలా ధారం. హక్కుల విలువను ప్రతిపౌరుడు తెలుసుకోవాలి. ఓటుహక్కు వినియోగంకి ఆధారం అయిన భారత ఎన్నికల విధానానికి సంభవించిన పరిజ్ఞానంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండడం అవసరం. ప్రజ స్వామ్య దేశంలో ఓటర్లు శాశ్వత ప్రభువులు. తమ భవిష్యత్తు మనుగడకు దేశంలో పాలన ఏవిధంగా ఉండాలో అంతిమంగా నిర్ణయించేది ఓటరు మాత్రమే. అక్షరాస్యత ద్వారా ఓటర్లలో శక్తి రావాలి అనేది లక్ష్యం. ఉన్నత పాఠశాలలో 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులకోసం, జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులకోసం ఎలక్ట్రోల్ లైబ్రరీ, క్లబ్, తదితర సామాజిక ప్రజా సమూహాలు ఉండే ప్రదేశంలో ఏర్పాటు చేయాలి. సామాజిక సమూహాలు నివశించి ప్రాంతాల్లో గ్రామాల్లో మరియు పట్టణాల్లో మహిళా గ్రూపుల్లో యువజన సంఘాల్లో ఎలక్ట్రోల్ లైబ్రరీ, ఫోరమ్ ఏర్పాటుచేసి విజ్ఞానం అందించాలి. ఓటు ఓటరు ఎన్నికలు, ప్రజాస్వామ్యం పౌర సమాజం గురించి రాజకీయ విజ్ఞానం క్రమ క్రమంగా పెంపొందించుకోవాలి. పౌరుడు ప్రజాస్వామ్యం, పౌర సమాజం, గుర్చి రాజకీయ విజ్ఞానం క్రమక్రమంగా పెంపొందించుకుంటూ విభిన్న శక్తులు సమీకరిం చుకొనుటకు తోడ్పాటు కావడం అవుతుంది. సారూప్యత గలిగిన పౌర బృందాలలో సమన్వయం పెంపొందించుకోవడం ముఖ్యం. ఎన్నికల పరిజ్ఞానం పొందడం, సమర్థవంత ఓటర్లుగా తయారుకావడంతో పాటు రాజకీయ రంగంలో లోటుపాట్లు నియంత్రించుటకు ఇది సంఘటిత సాధనంగా ఉపకరిస్తుంది. సామాజిక రాజకీయ అంశాలకు సంబంధించిన అవసరాలతో వ్యక్తిగత అవసరాలు కన్నా పౌర సమాజం అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చి ఓటర్లు కలసి పనిచేస్తారు. ఓటరు స్వయం నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన పరిజ్ఞానం పొందుటకు సామర్థ్యంతో సమర్థవంతమైన నిర్ణయాలు అమలు చేయుటకు బృందసభ్యుల తోడ్పాటు లభిస్తుంది.

వైవిధ్యంలో ఉన్న ప్రస్తు తం కొనసాగుతున్న వివిధ పౌర సం ఘాల్లో ఓటు హక్కు వినియోగం, ఎన్నిక పరిజ్ఞానం విస్త రణ ఒక ఆశయంగా చేసి పనిచేయాలి. చిన్న చిన్న ప్రజా విభాగాలు సహాయంతో ఓటుహ క్కు వినియోగం విలువలను పెంపొందిం చడంపై సమాజ క్రమం ముందుకు సాగాలి. వ్యక్తుల సమిష్టి సమస్యలు బయటి ఏజెన్సీలపై వ్యక్తులపై అత్యున్నత వర్గాలపై ఆధారపడకుండా సర్వ స్వాతంత్ర్యం గా పరిష్కరించుకోగలగాలి. ఈదశలో పౌరుగు వారికి ప్రతిబంధకంగా తయారు కాకూడదు. స్వయం సామర్థ్యం తో పౌరులు నిర్ణయాలు అమలు జరిగేందుకు ప్రజా ప్రతినిధులకు పరిపాలనా అధి కారం అతి తక్కువగా ఉన్న ప్రభుత్వాల కోసం ఓటరు మూలకం కావాలి. ప్రజా సంఘం ప్రేరణ కావాలి..



- కె.సన్యాసిరాజు

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శుక్రవారం 25-1-2019



సింహాచలేశుని దర్శనార్థం యూకే, యూఎస్, ఆస్ట్రేలియా దక్షిణా ఆఫ్రికా దేశాలకు చెందిన 68 మంది సభ్యుల బృందం. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ట్రీట్ మెంట్ కోసం అక్కడకు వెళ్లిన వెంకీ



దాదాపు దశాబ్ద కాలం తర్వాత వెంకటేష్ తనదైన మార్క్ ఎంటర్ టైన్ మెంట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ పదేళ్ల తాను చేసిన సినిమాలు ప్రేక్షకులను పూర్తి స్థాయిలో ఎంటర్ టైన్ చేయలేక పోయాయి. ఎట్టకేలకు 'ఎఫ్ 2' చిత్రం తనకు తృప్తినిచ్చిందని వెంకీ ఇటీవలే చెప్పుకొచ్చాడు. వరుణ్ తేజ్ తో కలిసి నటించిన వెంకీ 'ఎఫ్ 2' మొత్తంను తన భుజాలపై వేసుకుని నడిపించాడు. భార్య బాధితుడి పాత్రలో వెంకీ నవ్వించాడు. ఎఫ్ 2 చిత్రంతో వెంకీ ఈజ్ బ్యాక్ అంటూ ఆయన అభిమానులు సంతోషంగా ఉన్నారు. వెంకటేష్ తదుపరి చిత్రం విషయంలో గత కొన్ని రోజులుగా పలు రకాల వార్తలు వస్తున్నాయి. తదుపరి చిత్రం ఏమో కాని ప్రస్తుతం వెంకటేష్ విశాఖపట్నంలో నేచురల్ క్యూర్ ట్రీట్ మెంట్ తీసుకుంటున్నాడట. దాదాపు మూడు వారాల పాటు అక్కడ ట్రీట్ మెంట్ ఉంటుందని తెలుస్తోంది. గతంలో ఇద్దరు ముగ్గురు సీనియర్ స్టార్ హీరోలు కూడా అక్కడ ట్రీట్ మెంట్ తీసుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా వెంకటేష్ కూడా ట్రీట్ మెంట్ తీసుకుంటున్నాడు. వెంకీ ఏ సమస్య గురించి ట్రీట్ మెంట్ తీసుకుంటున్నాడనే విషయంపై క్లారిటీ అయితే లేదు కాని రాబోయే సినిమాల్లో మరింత ఉత్సాహంగా వెంకీ కనిపిస్తాడనే నమ్మకంను మాత్రం సినీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ 2కు కొనసాగింపుగా 'ఎఫ్ 3' చిత్రం రాబోతుంది. ఆ చిత్రం కూడా తప్పకుండా వెంకీ కెరీర్ లో మరో నిలిచి పోయే సినిమా అవుతుందని అప్పుడే నమ్మకంగా చెబుతున్నారు. మొదటగా మేనల్లుడు నాగచైతన్యతో కలిసి 'వెంకీ మామ' చేసేందుకు వెంకీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. ఆ తర్వాత సినిమాలు ఏముంటాయో చూడాలి.



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మన ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో మూలే రామి రెడ్డి పర్యవేక్షణ ఉచిత కంటి పరీక్షలు మరియు కళ్ళ అద్దాలు,మందులు ఇవ్వబడును స్థలం:అల్లిపురం చెరువు గట్టు కమ్యూనిటీ హాల్ సమయం:ఉదయం 8 గంటల నుండి నిర్వహించారు

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు ఎన్టీ రామారావని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్రమంత్రి కళా వెంకట్రావు అన్నారు. రైల్వేన్యూకాలనీలో టీడీపీ నాయకులు ఎం వెంకటరావు, ఎన్టీఆర్ సేవాసంఘం సంయుక్తం ఏర్పాటుచేసిన కాంస్య విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, రాష్ట్రమంత్రి అయ్యన్న పాత్రుడు, ప్రభుత్వ విప్ గణబాబు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాస రావ్, అనిత, గిడ్డ ఈశ్వరి, ఎమ్మెల్సీలు పప్పల చలపతిరావు, మాణిక్య వరప్రసాద్, కొత్తపల్లి సుబ్బారాయుడు హాజరయ్యారు. విగ్రహదాత ఎం వెంకటరావు, ఎన్టీఆర్‌సేవా సంఘం ప్రతినిధి గోగినేని సాంబశివరావును మంత్రి కళావెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు.

వరుణ్ కొత్త సినిమా డేట్ ఫిక్స్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన కెరీర్ ప్రారంభం నుంచి కంటెంట్ బేస్డ్ సినిమాలో నటిస్తూ మెగా ఫ్యామిలీ హీరోలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నాడు. విక్టరీ వెంకటేష్ తో కలిసి నటించిన మల్టిస్టారర్ 'ఎఫ్-2'తో వరుణ్ రీసెంట్ గా సూపర్ హిట్ సాధించాడు. ఈ సినిమా తర్వాత కూడా వరుణ్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులను లైన్లో పెట్టాడు. అందులో ఒకటి తమిళ సూపర్ హిట్ ఫిలిం 'జిగార్తాండ' రీమేక్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో బాబీ సింహా పాత్రలో వరుణ్ తేజ్ నటిస్తాడని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు వరుణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని సమాచారం. ఈ సినిమాను జనవరి 27 వ తేదీన లాంచ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారట. ఈ సినిమాలో వరుణ్ తేజ్ విలన్ షేడ్స్ ఉన్న డాన్ పాత్రలో నటిస్తాడు. మరి సిద్ధార్థ్ పాత్రలో నటించే మరో హీరో వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. దర్శకుడు హరీష్ శంకర్ కు కమర్షియల్ ఎలిమెంట్స్ తో కూడా సినిమాలో తీయడంలో మంచి పట్టుంది. పైగా రీమేక్ సినిమాలో బెస్ట్ అని చెప్పుకునే 'గబ్బర్ సింగ్' కు దర్శకుడు కావడం తో ఈ సినిమాను కూడా తెలుగు ప్రేక్షకుల టేస్ట్ కు తగ్గట్టు రూపొందిస్తాడని మనం ఆశించవచ్చు. రాక్ స్టార్ దేవీ శ్రీప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తాడు. బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అయనాంక బోస్ ఈ సినిమాకు పనిచేస్తాడు.

రామ్‌తో అనూ ఆటాపాటా



సెంటిమెంటు పరిశ్రమలో సెంటిమెంట్ ని బ్రేక్ చేయడం అంటే గట్స్ ఉండాలి. ఈ గట్స్ విషయంలో ఇటీవల మన మేకర్స్ హీరోలను ప్రశంసించి తీరాలి. ఫ్లాప్ డైరెక్టర్ అని పక్కన పెట్టకుండా స్నేహం కోసం హీరోలు అవకాశాలిస్తున్నారు. రవితేజ సాయిధరమ్ రామ్ లాంటి హీరోలు అయితే దర్శకులకు ఇచ్చిన కమిట్మెంట్ పై స్నేహం కోసం నిలబడి సినిమాలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. ఫ్లాప్ దర్శకులకు అవకాశాలిస్తున్నాం అని భయపడే సన్నివేశం వీళ్లలో కనిపించడం లేదు. సెంటిమెంటు స్టంటు పరిశ్రమలో ఇదో కొత్త ట్రెండ్ అనే చెప్పాలి. వరుస పరాజయాలతో అసాధారణ స్టార్ డమ్ ని కోల్పోయి హీరోల నుంచి తిరస్కారానికి గురైన పూరి జగన్నాథ్ కి రామ్ ఓ అవకాశం ఇచ్చాడు. అయితే సేమ్ సన్నివేశంలో ఉన్న రామ్ కి పూరి కూడా రిటర్న్ గిఫ్ట్ (ఛాన్స్) ఇచ్చాడనే చెప్పాలి. ఈ ఇద్దరూ ఫ్లాపుల్లో ఉండీ మరో ఫ్లాప్ హీరోయిన్ కి ఛాన్సివ్వడం ప్రస్తుతం హాట్ టాపిక్. ఇటీవలే ఇస్మార్ట్ శంకర్ చిత్రీకరణ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ సినిమాకి కాస్టింగ్ సెలక్షన్ పనిలో పూరి- ఛార్మి బృందం బిజీ బిజీగా ఉన్నారు. అంతేకాదు రామ్ సరసన కథానాయికగా అను ఇమ్మాన్యుయేల్ ని ఎంపిక చేసారని తెలుస్తోంది. అజ్ఞాతవాసి నా పేరు సూర్య లాంటి డిజాస్టర్లతో అను ఇమ్మాన్యుయేల్ ఒక్క సారిగా బ్యాక్ బెంచీకి పరిమితమైపోయింది. తనపై ప్రస్తుతం నెగెటివిటీ ప్రభావం తీవ్రంగానే ఉంది. అయితే దేనికీ పూరి రామ్ భయపడలేదనే తాజా ఎంపికను బట్టి అర్థమవుతోంది. అనూపై ఐరెన్ లెగ్ అన్న టాక్ వినిపించినా వెరవక అవకాశం ఇచ్చారు. మొత్తానికి ఈ ఫ్లాప్ బ్యాచ్ అంతా కలిసి మరో ఫ్లాప్ బ్యూటీకి ఛాన్సివ్వడంపైనా ఆసక్తికర చర్చ సాగుతోంది. హిట్టు ఫ్లాపుతో సంబంధం లేకుండా డేరింగ్ డెసిషన్స్ తో ఇస్మార్ట్ శంకర్ టీమ్ ఆకట్టుకుంటోంది. ఇప్పటికే రామ్ లుక్ కి అద్భుత స్పందన వచ్చింది. ఈసారి పూరి టీమ్ ఏదో కొత్త మ్యాజిక్ చేస్తుందన్న అంచనాలు ఏర్పడ్డాయి.

అక్కినేని హీరోలు నెక్స్ట్ ఏంటి?



అక్కినేని హీరోలు 2019 ని క్లీన్ స్వీప్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. 2018 ఓటమి భారంపై కసి తీర్చుకోవాలన్న పంతం కనిపిస్తోందిట. ఇప్పటికే కింగ్ నాగార్జున వరుసగా సినిమాల్లో నటించేందుకు సన్నాహకాల్లో ఉన్నారు. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వ ంలో బంగార్రాజు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వ ంలో మన్మధుడు 2 చిత్రాల్ని సాధ్యమైనంత తొందరగానే ప్రారంభించేందుకు నాగార్జున సన్నాహకాల్లో ఉన్నారు. వారం రెండు వారాల గ్యాప్ లోనే ఈ రెండు చిత్రాల్ని ప్రారంభిస్తారని తెలుస్తోంది. నాగార్జున తరహాలోనే అక్కినేని నాగచైతన్య కెరీర్ పరంగా దూకుడు చూపించబోతున్నాడట. ప్రస్తుతం సమంత-చైతన్య జంటగా నటిస్తున్న మజిలీ నెలాఖరు నాటికి చిత్రీకరణ పూర్తి చేసుకుంటోందిట. సైమల్టేనియస్ గా నిర్మాణానంతర పనులు సాగుతున్నాయి. తొందర్లోనే రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈనెలాఖరు నాటికి కానీ వచ్చే నెల ప్రారంభంలో కానీ వెంకీమామ చిత్రీకరణకు చైతూ ఎటెండ్ అవుతాడని చెబుతున్నారు. దసరాకి ఈ సినిమాని రిలీజ్ చేయాలన్నది ప్లాన్. అలాగే పలువురు యువదర్శకులు చెప్పిన కథల్ని విన్నాడు చైతూ. ఈ ఏడాదిలోనే మరో రెండు చిత్రాలకు ఓకే చెప్పే అవకాశం ఉందన్న ముచ్చటా అక్కినేని కాంపౌండ్ లో సాగుతోంది.

నెటిజన్లపై రియాక్షన్




కొన్ని రోజుల క్రితం అక్షర హాసన్ ప్రైవేట్ ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన విషయం తెల్సిందే. అవి లీక్ అయ్యాయంటూ అక్షర హాసన్ పోలీసులకు ఫిర్యాదు కూడా ఇచ్చింది. ఆ వివాదం ఇంకా కొనసాగుతున్న సమయంలోనే సౌత్ సినీ ప్రేక్షకులకు సుపరిచితురాలైన హన్సిక పర్సనల్ ఫొటోలు లీక్ అయిన విషయం తెల్సిందే. హన్సిక బికినీ ఫొటోలు మరియు కొన్ని ప్రైవేట్ ఫొటోలు సోషల్ మీడియాలో గత రెండు మూడు రోజులుగా సందడి చేస్తున్న నేపథ్యంలో ఆమె స్పందించింది. తన ప్రైవేట్ ఫొటోలు లీక్ అవ్వ డంపై హన్సిక స్పంది స్తూ... తన ఫోన్ హ్యాక్ అయ్యిందని తన ఫోన్ తో పాటు ట్విట్టర్ అకౌంట్ కూడా హ్యాక్ అయ్యిందని దయచేసి తన ట్విట్టర్ అకౌంట్ లో వచ్చే మెసేజ్ లను పోస్ట్ లను గురించి పట్టించుకోవద్దని కోరింది. నా ఫోన్ లో ఉన్న కొన్ని పర్సనల్ ఫొటోలను హ్యాకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తన ఫోన్ డేటా మరియు ట్విట్టర్ అకౌంట్ కు సంబంధించిన రికవరీ బ్యాక్ అండ్ వర్క్ జరుగుతుంది. త్వరలోనే అది పూర్తి చేసి ఆ తర్వాత హ్యాకర్స్ పై లీగల్ చర్యలు తీసుకుంటానంటూ హన్సిక చెప్పుకొచ్చింది. ఇలా సెలబ్రెటీల ఫోన్స్ మరియు సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ అవుతున్న నేపథ్యంలో టెన్షన్ తో ఫోన్ లో చాలా మంది తమ ప్రైవేట్ ఫొటోలను తీసేస్తున్నారు.

టాట్టూ సీక్రెట్ ఏంటి ప్రియా?



కన్నుగీటి కుర్రకారు గుండెల్లో గిలిగింతలు పెట్టి అసాధారణ ఫాలోయింగ్ సంపాదించుకుంది ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆడార్ లవ్ టీజర్ తో ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ అయిపోయిన ఈ మల్లూ బ్యూటీ ఒకానొక సందర్భంలో హౌస్ అరెస్టుకు గురయ్యానని చెప్పింది. తనని కలిసేందుకు ఎవరెవరో ఇంటి చుట్టూ తిరుగుతుంటే తన తల్లిదండ్రులు బెంబేలెత్తిపోయారని తనని కలవాలనుందని అడిగేస్తుంటే భయంతో తనని దాచేశారని ప్రియా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. తెలుగులో లవర్స్ డే పేరుతో ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం కానుకగా రిలీజవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ జేఆర్ సీలో జరిగిన ఆడియో వేడుకలో ప్రియా ప్రకాష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ అంతటివాడే ప్రియా అందచందాలకు వింక్ సెన్సేషన్స్ కు ఫిదా అయిపోయి ఆఫర్ ఇచ్చాడు. అతడే ముఖ్య అతిథిగా జరిగిన ఈవెంట్లో ప్రియాపైనే అందరి కళ్లు నిలిచాయి. ఆసక్తికరంగా ప్రియా ప్రకాష్ ఎడమ భుజానికి దిగువన మెడను ఆనుకుని ఉన్న టాట్టూ కలకలం రేపింది. ఆ టాట్టూ మీడియా కెమెరా కంట పడడం పదే పదే అక్కడే ఫ్లాష్లు మెరవడంతో ప్రస్తుతం ఆ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇంతకీ ఆ టాట్టూలో ఉన్న మీనింగ్ ఏంటి? అని పరిశీలిస్తే అదేమంత సింపుల్‌గా డీకోడ్ చేయగలిగే పదం కాదని అర్థమవుతోంది. ఇదో లాటిన్ పదం. భవిష్యత్ పై చిన్నపాటి ఆశ నమ్మకంతో నేడు జీవించండి అనే అర్థం వస్తోందిట.

బోస్ మిస్టరీపై గుమ్నామీ



ఈరోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి. భారత దేశానికి స్వాతంత్ర్యం రాక మునుపే నేతాజీ అదృశ్యం అయిన సంగతి తెలిసిందే. అయన విమాన ప్రమాదంలో మరణించారని కొందరు.. కాదు ఆయన ఒక బాబాలా మారిపోయి హిమాలయాల్లో అజ్ఞాత జీవితం గడిపారని మరికొందరు.. ఇలా ఎన్నో రకాల వాదనలు ప్రచారంలో ఉన్నాయి. అయన మరణం ఇప్పటికీ ఒక మిస్టరీగా కొనసాగుతోంది. ఇదిలా ఉంటే నేతాజీ జీవితంపై బాలీవుడ్ లో 'గుమ్నామీ' అనే టైటిల్ తో ఒక హిందీ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాకు క్యాప్షన్ 'ది గ్రేటెస్ట్ స్టోరీ నెవర్ టోల్డ్'. నేతాజీ జయంతి సందర్భంగా 'గుమ్నామీ' ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఈ సినిమాను అనూజ్ ధర్.. చంద్రచూడ్ ఘోస్ లు రాసిన 'కోనండ్రమ్'(క్లిష్టమైన.. తికమక పెట్టే సమస్య లేదా ప్రశ్న అని అర్థం) అనే పుస్తకం ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఫస్ట్ లుక్ లో ఒక వృద్ధుడు ఒక నవారు మంచంపై కూర్చొని గోడవైపు తదేకంగా చూస్తున్నాడు. ఆ గోడపై 'నేతాజీ మిస్సింగ్'.. బోస్ విమాన ప్రమాదంలో చనిపోయాడు'.. ఇలా నేతాజీకి సంబంధించిన వార్తలు ఉన్న పేపర్ క్లిప్పింగ్స్ అంటించి ఉన్నాయి. ఎడమ వైపు ఒక పాతకాలం ఇనప పెట్టె.. ఆ పెట్టెపై వెలుగుతున్న లాంతరు ఉన్నాయి. భారతదేశంలో ఎంతోమంది ఫ్రీడం ఫైటర్స్ ఉన్నప్పటికీ వారందరిలో నేతాజీకి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. అయన జీవితానికి.. మిస్టరీగా మిగిలిపోయిన మరణానికి సంబంధించిన సినిమా కాబట్టి ప్రేక్షకుల్లో ఆసక్తి కలగడం సహజం. శ్రీజిత్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకుడు. ఈ సినిమాను వచ్చే ఏడాది జనవరిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

బాప్ రే అదా.. వ్వాటే ట్యాలెంట్



అదాశర్మ యాక్టివిటీస్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనే లేదు. ఈ అమ్మడు సామాజిక మాధ్యమాల్లో తనని తాను ప్రమోట్ చేసుకునే తీరు ఎంతో క్రియేటివ్ గా ఉంటుంది. నిరంతరం రకరకాల ఫోటోలు వీడియోలతో యూత్ కి గాలం వేస్తుంటుంది. ఇప్పటికే ఇన్ స్టా ట్విట్టర్ లో ఈ అమ్మడికి విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పడింది.గత కొంతకాలంగా పలు అంశాలపై ప్రత్యేకించి వీడియోల్ని రూపొందిస్తూ అభిమానుల్ని అలరిస్తోంది. అందులో కొన్ని సామాజిక సందేశానికి సంబంధించినవి ఉన్నాయి. తాజాగా అదా శర్మ ఓ ఆసక్తికర వీడియోని ఇన్ స్టాలో అభిమానులకు షేర్ చేసింది. ఇందులో ఈ బ్యూటీ వెంట్రిలాక్విజమ్ మైమరిపిస్తోంది. చేతిలో ఒక పిల్లి బొమ్మను ఉంచుకుని .. ఇది రాధా అని పరిచయం చేస్తూనే అసలు పెదవి అన్నదే కదలకుండా వెంట్రిలాక్విలిజమ్ విద్యను ప్రదర్శించి ఔరా! అనిపించింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**